www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 147 ఆదివారం, అక్టోబర్ 11, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## ఢిల్లీలో నిరసనలపై పోలీసుల ఉక్కుపాదం!

**- కేజ్రీవాల్, మమతా బెనర్జీ సహా నలుగురు మాజీ సీఎంల అదుపులోకి.. 1,500 మందికి పైగా నిర్బంధం**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 10 :** ఓట ర్ల జాబితా సవరణలో అక్రమాలు జరిగా యం టూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో చేపట్టిన నిరసనలపై పోలీసులు చర్యలు చేప ట్టారు. శనివారం రాజధానిలో మిగతా2లో...

# ఎల్‌నినో ముప్పుపై ప్రభుత్వం అప్రమత్తం!

**● కొవిడ్ తరహాలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి ● నీరు, విద్యుత్ పొదుపునకు ప్రత్యేక చర్యలు.. అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

**హైదరాబాద్,అక్టోబర్ 10 :** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రానున్న పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొవిడ్ సమయంలో అనుసరించిన విధానంలోనే ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, నీటి లభ్యతపై ఒత్తిడి పెరగడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం



పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, సాగునీటి అవసరాలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రజల్లో నీటి పొదుపుపై అవగాహన పెంచాలని సూచించారు. విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి, సరఫరాలో అంతరాయాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే విద్యుత్ కొనుగోలుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో మిగతా2లో...

## రాజ్యాంగ సంస్థలపై రాజకీయాలు వద్దు!

**- ఓట్ల తొలగింపుపై ప్రతిపక్షాల విమర్శలు సరికాదు.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



**హైదరాబాద్,అక్టోబర్ 10 :** రాజ్యాంగబద్ధ సంస్థలను రాజకీయ వివాదాల్లోకి లాగడం సరికాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఎన్నికల సంఘంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు, ఓట్ల తొలగింపు మిగతా2లో...

# నవంబర్ 19నుంచి ఇందిరమ్మ బీమా!

**- కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల బీమా.. పథకం ప్రారంభానికి ప్రభుత్వం సన్నాహాలు**



**ఖమ్మం,అక్టోబర్ 10 :** రాష్ట్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నవంబర్ 19న ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందించేలా పథకాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు. శనివారం ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ బీమా మిగతా2లో...



## 'సర్'పై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టండి!

**బీజేపీ శ్రేణులకు రాంచందర్‌రావు పిలుపు**

**హైదరాబాద్, అక్టోబర్ 10 :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు, అధికార ప్రతినిధులు, వివిధ విభాగాల కన్వీనర్లు, మీడియా మిగతా2లో...

# జగన్‌కు ఈడీ షాక్..

- **అక్రమాస్తుల కేసులపై హైకోర్టును ఆశ్రయించిన ఏజెన్సీ**
- **జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో ఈడీ పిటిషన్**
- **రోజువారీ విచారణ జరపాలని పిటిషన్‌లో అభ్యర్థన**




**హైదరాబాద్ అక్టోబర్ 10 :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరుతూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుల్లో రోజువారీ విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు మిగతా2లో...

## ఏపీలో బీసీ రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోదం!

**స్థానిక సంస్థల్లో పదవుల వారీగా రిజర్వేషన్లు ఖరారు**

**మేయర్ పదవులకు 35.29 శాతం.. సర్పంచులకు 27.95 శాతం**



**అమరావతి,అక్టోబర్ 10 :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మి శ్రా కమిషన్ సిఫార్సులను ఆమోదిస్తూ పదవుల వారీ గా రిజర్వేషన్ల శాతాలను ఖరారు మిగతా2లో...

## దేశాన్ని అస్థిరపరిచే కుట్రలు సాగవు!

**● ఇండియా కూటమి, సీజేపీపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపణలు ● విదేశీ శక్తుల ఆదేశాలతో ఆందోళనలు చేస్తున్నారంటూ విమర్శలు**




## రాహుల్‌గాంధీతో విజయ్ భేటీ..

- **కాఫీతో రాజకీయ ముచ్చట్లు!**
- **గంటపాటు కీలక చర్చలు.. కేఫ్‌లో అభిమానులతో సెల్ఫీలు**



**చెన్నై, అక్టోబర్ 10 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత సి. జోసెఫ్ విజయ్ చెన్నైలో సమావేశమయ్యారు. నీలాంకరైలోని విజయ్ నివాసంలో సుమారు గంట పాటు వివిధ రాజకీయ అంశాలపై చర్చించారు. అనంతరం ఇద్దరూ సమీపంలోని కేఫ్‌కు వెళ్లి కాపుచినో కాఫీ, తిరమిసు, కుకీలు ఆస్వాదించారు. ఈ సందర్భంగా కేఫ్‌లో ఉన్న అభిమానులు ఇద్దరు నేతలను చూసేందుకు ఆసక్తి చూపించారు. పలువురు వారితో సెల్ఫీలు దిగారు. రాజకీయ చర్చల మిగతా2లో...

# దేశాన్ని అస్థిరపరిచే కుట్రలు సాగవు!

**న్యూఢిల్లీ,అక్టోబర్ 10 :** దేశంలో అస్థిరత సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నా యని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృ త్వంలోని ఇండియా కూటమి, సీజేపీతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనుచరులు ఈ ప్రయత్నాల్లో భాగస్వాములుగా ఉన్నారని విమర్శి ంచారు. శాంతి సామరస్యాలతో జీవిస్తున్న దేశ ప్రజల మధ్య ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. శనివారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించినప్పటికీ ప్రతిపక్షాలు తమ వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు. ప్రజల తీర్పు నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన నాయకులు దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం, విదేశీ శక్తుల ఆదేశాల మేరకు ఆందోళనలు నిర్వహిస్తున్నారని వ్యాఖ్యానిం చారు. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభ పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని నితిన్ నబీన్ పేర్కొన్నారు. దేశ పురోగతిని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాజ్యాంగం పేరుతో ప్రజాస్వామ్య వ్యవస్థను సవాలు చేయడాన్ని ప్రజలు అంగీకరించరని అన్నారు. దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను ప్రభుత్వం కఠినంగా ఎదుర్కొంటుందని హెచ్చరించా రు. దేశభక్తులంతా ఐక్యంగా నిలిచి ఇలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటారని నితిన్ నబీన్ వ్యాఖ్యానించారు.

# నవంబర్ 19నుంచి ఇందిరమ్మ బీమా!

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సుమారు 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా, దాదాపు 1.06 కోట్ల కుటుంబాలకు చెందిన 3.42 కోట్ల మందికి ప్రతినెలా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు భట్టి తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం కోసం సుమారు 72 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందించామని చెప్పారు.

గృహజ్యోతి పథకం ద్వారా సుమారు 53 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ బీమా పథకం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పథకం అమలుకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు, అర్హతలు, పరిహారం చెల్లింపు విధివిధానాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి!

**సర్వోత్తమ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.. పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు**

**ఖమ్మం,అక్టోబర్ 10 :**

ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పట్టభద్రులను నేరుగా కలవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించాలని సూచించారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ఖమ్మంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ చర్యలను పట్టభద్రులకు వివరించి, వారి విశ్వాసాన్ని పొందాలని పార్టీ శ్రేణులకు సూచించారు. **యువతకు ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యం** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 70 వేల ఉద్యోగాలు కల్పించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు విడుదల చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు కూడగట్టాలని సూచించారు. **ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు** ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బకాయిల చెల్లింపులపై దృష్టి సారించామని తెలిపారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల్లో సుమారు రూ.9 వేల కోట్లను చెల్లించినట్లు వెల్లడించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, విద్యావంతుల సమస్యలను అర్థం చేసుకుని వారికి ప్రభుత్వ విధానాలను వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రతి ఓటరును కలవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. **సమన్వయంతో పనిచేయాలి** ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకుని ప్రచారాన్ని విస్తృతం చేయాలని సూచించారు. పట్టభద్రుల ఓటర్ల జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరును సంప్రదించాలని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ, భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార కార్యక్రమాలు, పట్టభద్రులను సంప్రదించే విధానాలపై చర్చించినట్లు తెలిసింది.

# రేడియల్ రోడ్-2 టెండర్లలో భారీ కుంభకోణం!

**తక్కువ ధరకు బిడ్లు వేసిన సంస్థలకు అన్యాయం జరిగిందని కేటీఆర్ ఆరోపణలు**

**రూ.3,296 కోట్ల ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరపాలి.. టెండర్లు రద్దు చేయాలి**

**హైదరాబాద్,అక్టోబర్ 10 :** రాష్ట్రంలో రూ.3,296 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్లలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నచ్చిన సంస్థలకే పనులు కట్టబెట్టేందుకు టెండర్ల ప్రక్రియను నిర్వహించారనే అనుమానాలు వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. టెండర్లను రద్దు చేసి, మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.బుద్వేల్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొడంగల్ సమీపంలోని జాతీయ రహదారి 167ఎన్ వరకు 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి ప్రభుత్వం మూడు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచింది. గత నెల 30వ తేదీతో బిడ్ల దాఖలు గడువు ముగియగా, ఈ నెల 8వ తేదీ నాటికే సాంకేతిక మూల్యాంకనం, బిడ్డర్ల అర్హతల పరిశీలన, ఆర్థిక బిడ్ల పరిశీలన, కేటాయింపుల ప్రక్రియ పూర్తయినట్లు సంబంధిత పత్రాల్లో పేర్కొన్నారని కేటీఆర్ తెలిపారు.రూ.3,296




కోట్ల భారీ ప్రాజెక్టుకు సంబంధించి 13 బిడ్ల పరిశీలన, అర్హతల నిర్ధారణ, పనుల కేటాయింపుల ప్రక్రియను సెలవులు మినహాయిస్తే కేవలం ఐదు పని దినాల్లోనే ఎలా పూర్తి చేశారని ఆయన ప్రశ్నించారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకతపై అనుమానాలు ఉన్నందున ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు.ప్రతి ప్యాకేజీకి ఎన్ని సంస్థలు బిడ్లు దాఖలు చేశాయి? ఎన్ని సంస్థలు అర్హత సాధించాయి? ఏ సంస్థ ఎంత ధరను కోట్ చేసింది? అంచనా వ్యయంతో పోలిస్తే తుది కేటాయింపు ఎంత ఎక్కువగా ఉంది? వంటి వివరాలను వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒకే సంస్థను ఒక ప్యాకేజీలో అర్హంగా, మరో ప్యాకేజీలో అనర్హంగా ఎలా ప్రకటించారని ప్రశ్నించారు.అతి తక్కువ ధరకు బిడ్లు వేసినట్లు చెబుతున్న సుషీ ఇన్‌ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్‌ను మూడు ప్యాకేజీల్లోనూ అనర్హంగా ప్రకటించడంపై కూడా కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల మూడు ప్యాకేజీల్లో కలిపి రాష్ట్రానికి సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లు తుందని సదరు సంస్థ తరఫున కోర్టులో సమర్పించిన వాదనల్లో పేర్కొన్నట్లు ఆయన వెల్లడించారు. టెండర్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ కోరారు. టెండర్ల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేసి, నిష్పక్షపాతంగా విచారణ జరిపిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అయితే, ఈ అంశంపై కేటీఆర్ చేసినవి ఆరోపణలు కాగా, వాటిపై ప్రభుత్వ వివరణ లేదా విచారణ ఫలితాలు వెలువడాల్సి ఉంది.

# ఢిల్లీలో నిరసనలపై పోలీసుల ఉక్కుపాదం!

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన ఆందోళనల సందర్భంగా 1,500 మందికి పైగా నిరసనకారులను నిర్బంధించారు. వారిలో నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, పినరయి విజయన్, మాణిక్ సర్కార్ ఉన్నారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు భారీగా మోహరించి, పలు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు.నిరసనలో పాల్గొనేందుకు వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు కేరళ మాజీ సీఎం పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కూడా నిర్బంధానికి గురయ్యారు.ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును అణచివేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలపై సమాధానం చెప్పాల్సిన ఎన్నికల సంఘం, నిరసనలను అడ్డుకోవడంపై దృష్టి పెట్టిందని ఆరోపించారు. మరోవైపు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పోలీసులు పేర్కొన్నారు.ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో రాకపోకలపై ఆంక్షలు విధించడంతో పాటు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సంఘం పనితీరుపై అధికార, ప్రతిపక్షాల మధ్య వివాదం మరింత ముదిరింది.

# రాజ్యాంగ సంస్థలపై రాజకీయాలు వద్దు!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలపై ఆయన స్పందించారు. ఓట్లను భారీ సంఖ్యలో తొలగించారన్నది అపోహ మాత్రమేనని పేర్కొన్నారు.ప్రతిపక్షాలు అతిగా వ్యవహరిస్తున్నాయని వెంకయ్య నాయుడు విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలంటూ వస్తున్న డిమాండ్లు సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధ సంస్థల పనితీరును రాజకీయాలతో ముడిపెట్టడం తగదని సూచించారు.ఎన్నికల్లో విజయం సాధించినప్పుడు గొప్పలు చెప్పుకోవడం, ఓటమి ఎదురైనప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎంలను) నిందించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై విమర్శలు చేసేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.రాజ్యాంగ సంస్థలను వీధుల్లోకి లాగడం వల్ల దేశ ప్రతిష్ఠకు భంగం కలిగే అవకాశం ఉందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఈ అంశంపై ఎందుకు వివాదం చేస్తున్నాయో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. రాజకీయ విభేదాల కంటే దేశ ప్రతిష్ఠకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.

# జగన్‌కు ఈడీ షాక్..

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని ఈడీ తన పిటిషన్‌లో అభ్యర్థించింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన తొమ్మిది చార్జిషీట్లు దాదాపు దశాబ్ద కాలంగా సీబీఐ ప్రత్యేక కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని ఈడీ తెలిపింది. నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ల పరిష్కారం కాకపోవడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని పేర్కొంది. విచారణకు జగన్‌తో పాటు ఇతర నిందితులంతా వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కూడా ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది.గత కొన్నేళ్లుగా ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టుల విచారణ, ఉన్నత న్యాయస్థానాల్లో సవాళ్లు వంటి పలు న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ జరగాల్సి ఉంది.

# ఏపీలో బీసీ రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోదం!

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. సుప్రీంకోర్టు తీర్పు, నిబంధనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు వెల్లడించారు.గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు 26.73 శాతం, సర్పంచులకు 27.95 శాతం, ఎంపీటీసీలకు 25.55 శాతం, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు 24.60 శాతం, జెడ్పీ చైర్‌పర్సన్లకు 23.08 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సభ్యులకు 32.7 8 శాతం, మున్సిపల్ చైర్‌పర్సన్లకు 33.02 శాతం, మేయర్ పదవులకు 35.29 శాతం రిజర్వేషన్లు ఖరారు చేశారు.స్థానిక సంస్థల్లో బీసీలకు చట్టపరంగా రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రులు తెలిపారు. ఈ సిఫార్సుల ఆధారంగా తదుపరి ప్రక్రియ కొనసాగనుంది.

# రాహుల్‌గాంధీతో విజయ్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సాధారణంగా అభిమానులతో ముచ్చటిస్తూ కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థులతో సమావేశంలో పాల్గొనేందుకు చెన్నై వచ్చిన రాహుల్‌గాంధీ.. విజయ్‌తో భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్, టీవీకే మధ్య సమన్వయం, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. అయితే సమావేశంలో చర్చించిన అంశాలపై ఇరు పార్టీల నుంచి అధికారిక వివరాలు వెల్లడికాలేదు.

# ఎల్‌నినో ముప్పుపై ప్రభుత్వం అప్రమత్తం!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావాన్ని పరిశీలించి, రైతులకు అవసరమైన సహాయం అందించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితులను నిరంతరం సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు.

# ‘సర్’పై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టండి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను రూపొందిస్తోందని పేర్కొన్నారు. బోగస్ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల ఓటములతోనే కాంగ్రెస్ రాజ్యాంగ సంస్థలపై విమర్శలు చేస్తోందని ఆరోపించారు. ‘ఓట్ చోరీ’ ప్రచారాన్ని ప్రజల్లో వాస్తవాలతో తిప్పికొట్టాలని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి కలిగించే ప్రయోజనాలను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# భాద్రపద అమావాస్యతో బతుకమ్మ సంబరాలకు శ్రీకారం!

- ప్రకృతి పూల పండుగ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ
- తొమ్మిది రోజుల పాటు ఆడపడుచుల సందడి.. గౌరమ్మకు ప్రత్యేక పూజలు

**(లక్ష్మీదేవిపేట )ములుగు జిల్లా, ప్రతినిధి అక్టోబర్ 10 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు భాద్రపద అమావాస్యతో శ్రీకారం చుడతారు. ప్రకృతిలో సహజంగా లభించే రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి, మహిళలు సామూహి కంగా పాటలు పాడుతూ, ఆటలాడుతూ తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రకృతికి, మనిషికి ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చాటిచెప్పే ఈ పూల పండుగ తెలంగాణ ప్రజల జీవనశైలిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బతుకమ్మ పండుగ ఆవిర్భావం వెనుక అనేక జానపద కథలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ఒక కథ ప్రకారం, అన్యాయాలను ఎదుర్కొన్న ఓ బాలిక జ్ఞాపకార్థం ప్రజలు ఆమెను 'బతుకమ్మ'గా కీర్తించారని చెబుతారు. అయితే ఈ కథకు చారిత్రక ఆధారాలు స్పష్టంగా లేవు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు గౌరమ్మను పూజిస్తూ తమ కుటుంబాలు సుఖసంతోషాలతోఉండాలని, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తారు.

**తొమ్మిది రోజుల బతుకమ్మ ప్రత్యేకత**
బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పేర్లతో జరుపుకోవడం ఆనవాయితీ. ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ పేర్లతో వేడుకలు నిర్వహిస్తారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి, బతుకమ్మలను ఊరేగించి, సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేస్తారు.పూల అందాలు, జానపద గీతాలు, సంప్రదాయ వంటకాలు, మహిళల సామూహిక భాగస్వామ్యంతో బతుకమ్మ పండుగ తెలంగాణ పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ ప్రత్యేక శోభను సంతరించుకుంటుం ది. ప్రకృతిని గౌరవించడం, పూల ప్రాధాన్యతను గుర్తించడం, కుటుంబ బంధాలను బలోపేతం చేయడం వంటి సందేశాలను ఈ పండుగ అందిస్తుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ల ఒక్కరిపై ఉంది.





# నల్సార్ జంక్షన్‌లో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

- ప్రమాదాల నివారణే లక్ష్యం.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి





**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 10 (పీపుల్స్ న్యూస్):**
ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్‌స్పాట్‌గా గుర్తించిన నల్సార్ జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసులు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారి ప్రమాదాలను నివారించడం, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడం, సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకూడదని, నిర్ణీత వేగ పరిమితులను పాటించాలని పోలీసులు సూచించారు. లేన్ క్రమశిక్షణ, ట్రాఫిక్ సిగ్నల్లకు అనుగుణంగా ప్రయాణించడం, పాదచారుల భద్రతకు ప్రాధాన్యమివ్వడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.జంక్షన్లు, పాదచారుల క్రాసింగ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సేవల వాహనాలకు దారి ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపితే ప్రమాదాలను తగ్గించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ తిరుమలగిరి ఏసీపీ జి. శంకర్ రాజు, అల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్ రెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ జి. జనకీరాములు, ఎస్ఐలు ఎ. నవీన్ రెడ్డి, ఎం. కిషోర్, రోడ్ సేఫ్టీ ఎస్ఐ జోజి, హెచ్‌కేఆర్ రోడ్‌వేస్ ప్రతినిధి బాలరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేట సబ్‌స్టేషన్‌లో విద్యుత్ కోతల మోత!

- రోజుకు 20 సార్లు సరఫరా నిలిపివేత.. లోవోల్టేజీతో రైతుల మోటార్లు మటాష్!
- అధికారులకు ఫోన్ చేసినా స్పందన కరువు.. పంటలు కాపాడుకోవడం ఎలా అంటూ అన్నదాతల ఆవేదన

**(లక్ష్మీదేవిపేట )ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు సుమారు 20 సార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, తిరిగి రావడం జరుగుతోందని, కనీసం అరగంట కూడా నిరంతరాయంగా కరెంటు ఉండటం లేదని వాపోతున్నారు. ఇప్పటికే వర్షాధార పరిస్థితులతో పంటలను కాపాడుకోవడం కష్టంగా మారిన తరుణంలో, తరచూ విద్యుత్ కోతలు రైతుల కష్టాలను పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**లోవోల్టేజీతో మోటార్లు దెబ్బతింటున్నాఈ?**
విద్యుత్ సరఫరాలో వోల్టేజీ హెచ్చుతగ్గుల కారణంగా వ్యవసాయ మోటార్లు దెబ్బతింటున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి ఇటీవలే అమర్చుకున్న మోటార్లు సైతం పనిచేయకుండా పోతున్నాయని, దీంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని చెబుతున్నారు. పంటలకు నీరు అందించాల్సిన కీలక సమయంలో విద్యుత్ సరఫరా ఇలా అస్తవ్యస్తంగా ఉంటే పంటలను ఎలా కాపాడుకోవాలని ప్రశ్నిస్తున్నారు.
ఫోన్ చేసినా స్పందన లేదు?విద్యుత్ సరఫరా సమస్యపై ఏఈ, డీఈలకు ఫోన్ చేసినా సరైన స్పందన లభించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేవారు ఎవరని నిలదీస్తున్నా రు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, తరచూ సరఫరా నిలిచిపోవడానికి గల కారణాలను గుర్తించాలని కోరుతున్నారు.

**అధికారులు స్పందించేదెప్పుడు?**
రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందని, తరచూ కోతలు, వోల్టేజీ సమస్యలతో నష్టపోతున్న తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. దెబ్బతిన్న మోటార్ల సమస్యతో పాటు సరఫరాలో హెచ్చుతగ్గులను అధికారులు తక్షణమే పరిశీలించి, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి లక్ష్మీదేవిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తారా? లేక రైతుల ఇబ్బందులు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

# రూ.1000 కోట్ల లావాదేవీలు

- సైబర్ నిందితుల ఇళ్లలో సోదాలు
- ఖమ్మం జిల్లా సత్తుపల్లి, రాజుగూడెంలలో సీఎస్‌బీ
- అధికారుల తనిఖీలు
- బెంజ్ కారు, ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు, స్థిరాస్తి పత్రాల స్వాధీనం




**సత్తుపల్లి, అక్టోబరు 10 :** సంచలనం సృష్టించిన సైబర్, ఇతర ఆర్థిక నేరాల కేసుల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం, వేంసూరు మండలం రాజుగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు నిందితుల ఇళ్లలో శుక్రవారం సోదాలు నిర్వహించారు. సీఎస్‌బీ డీఎస్పీ కేవీఎం ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులు స్థానిక పోలీసుల సాయంతో సైబర్ కేసుల్లో అరెస్టయిన నాగప్రసాద్, సతీశ్‌ల ఇళ్లలో సోదాలు చేశారు. అయితే, సీఎస్‌బీ అధికారులు రావడానికి ముందే వారు బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం.సత్తుపల్లిలోని బొప్పన నాగప్రసాద్ ఇంట్లో సోదాలు చేసిన అధికారులు.. మెర్సిడెజ్ బెంజ్ కారు, ఆరు సెల్‌ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, స్థిరాస్తి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సీజ్ చేసినట్లు తెలిసింది. వేంసూరు మండలం రాజుగూడెం గ్రామానికి చెందిన మరో నిందితుడు మేడా సతీశ్ ఇంట్లోనూ తనిఖీలు చేసిన అధికారులు స్థిరాస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. సైబర్, ఇతర ఆర్థిక అక్రమాలకు పాల్పడిన ఆరోపణలపై గత జనవరి నుంచి వీఎం బంజర, సత్తుపల్లి పట్టణ పోలీస్‌స్టేషన్లలో రెండు కేసులు నమోదయ్యాయి.ఆయా కేసుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన పలువురు నిందితులు రూ.1000 కోట్లపైనే ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని తేల్చారు. అంతర్జాతీయ సైబర్ క్రైం నేరస్థులతో జతకట్టి ఆస్ట్రేలియా, కంబోడియా తదితర దేశాల్లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా మన దేశంతో పాటు ఇతర దేశాల వారినీ మోసగించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.కొల్లగొట్టిన సొత్తును మ్యూల్ ఖాతాల ద్వారా మళ్లించి సొమ్ము చేసుకున్నారని తెలిసింది. ఈ రెండు కేసుల్లో 55 మందిని అరెస్టు చేశారు. వారిలో నాగప్రసాద్, సతీశ్ కూడా ఉన్నారు. సతీశ్ ఖాతా ద్వారా రూ.135.48 కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ ప్రకటించిన విషయం తెలిసిందే. సత?షతో పాటు ఆయన సోదరి భానుప్రియ, బావ మనోజ్‌కల్యాణ్‌లను కూడా అరెస్టు చేశారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన నల్గొండ అదనపు కలెక్టర్







**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10( పీపుల్స్ న్యూస్)**
మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శనివారం నల్గొండ అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు బద్రు, అరుణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాలనగర్‌లో దుర్గమ్మ గుడి వద్ద అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ..

**సంబరాలను విజయవంతం చేసిన మహిళలకు, నాయకులకు మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు.**

**బాలానగర్ అక్టోబర్ 11 ( పీపుల్స్ న్యూస్)** బాలనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలనగర్ దుర్గామాత ఆలయం సమీపంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయడంలో సహకరించిన మహిళలకు, బీఆర్ఎస్ మహిళా నాయకులకు, స్థానిక నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.గత 19 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలను నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిల్లలు మహిళలు కార్యకర్తలు టీఆర్ఎస్ నాయకులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు నృత్యాలు చేయడం ఆకర్షణీయంగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, భావితరాలకు వాటి ప్రాధాన్యతను తెలియజేసేలా ఇటువంటి పండుగలను సమిష్టిగా నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల భాగస్వామ్యంతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## భక్త మార్కండేయ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారికి చేనేత పట్టుచీర సమర్పణ:



**చిట్యాల అక్టోబర్ 10 :** చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం చేనేత పట్టుచీరను సమర్పించారు. చీరదాత చేపూరి శ్రీనివాస్--శోభ దంపతులు అందించిన పట్టుచీరను ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కోలాటాలు, భజన పాటలతో ఊరేగింపుగా కనకదుర్గ అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చీరదాత దంపతులను, మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులును సంఘం ప్రతినిధులు సన్మానించారు. పద్మశాలి కుల పెద్దలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన కనకం సుధాకర్ కు ఘన సన్మానం

**పెద్దపల్లి,అక్టోబర్ 10:-** హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఎస్ఐగా పదోన్నతి పొందిన కనకం సుధాకర్ ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. 8 ఇంక్లైన్ కాలనీలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈదునూరి రమేష్ కె.సుధాకర్ ను శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్,సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన సుధాకర్ చిన్నతనం ఉండే పోలీసు ఉద్యోగం సంపాదించాలనే కోరికతో కష్టపడి చదువుకొని ఎన్ని అడ్డంకులు,అవాంతరాలు ఎదురైనా గమ్యం దిశగా పయనిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా సుధాకర్ ఉద్యోగం సంపాదించారు. అలాగే హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ తన విధి నిర్వహణలో ఎలాంటి రిమార్కులు లేకుండా పై అధికారుల మన్ననలు పొంది ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన సుధాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## వలిగొండ వాడవాడలా ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ - పూల పండుగతో పులకిస్తున్న ఊరు



**వలిగొండ అక్టోబర్ 10** బతుకమ్మ పండుగ వేడుకలతో వలిగొండ పట్టణ కేంద్రంలోని పలు విధులు సందడిగా మారాయి. ఊరిలో వాడవాడలా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తొలిరోజు అయిన ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా వలిగొండలోని ప్రతి వాడలో ఆడపడుచులు గుంపులు గుంపులుగా చేరారు. ఇంటి ముందు ముగ్గులు, గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి పూలతో మన ప్రకృతి సంస్కృతిని చాటుతూ, పూలనే దేవతగా కొలుస్తూ మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం కాగానే వాడల్లోని బతుకమ్మల చుట్టూ చేరి, వలయంగా నిలబడి ఆటపాటలతో అలరించారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి

**వలిగొండ అక్టోబర్ 10** ఆడపడుచులందరికీ ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే గొప్ప సంప్రదాయం మన బతుకమ్మ పండుగ గొప్పతనమని అన్నారు. వాడవాడలా జరుగుతున్న బతుకమ్మ వేడుకలు మన ఐక్యతకు, మన సంస్కృతికి నిదర్శనమని, రాబోయే తొమ్మిది రోజులు అందరూ కలిసికట్టుగా, సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.



# 800 ఏళ్ల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయానికి ఓపెన్‌కాస్ట్ ముప్పు!

- బొగ్గు తవ్వకాల కోసం పేలుళ్లు జరిపితే చారిత్రక కట్టడాల భద్రతకు ప్రమాదం!
- వెంకటాపూర్ ఓపెన్‌కాస్ట్ తవ్వకాల ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలి
- యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని, చారిత్రక రామప్ప చెరువును కాపాడాలి.
- వాటి భద్రతపై పూర్తి స్థాయి శాస్త్రీయ అధ్యయనం నిర్వహించకుండా వెంకటాపూర్ ప్రాంతంలో ఓపెన్‌కాస్ట్ బొగ్గు తవ్వకాలకు ముందుకు వెళ్లకూడదు.




**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (పీపుల్స్ న్యూస్ )** ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రాంతంలో ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ బొగ్గు తవ్వకాలపై ప్రభుత్వం తక్షణమే పునరాలోచించాలని భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్) పార్టీ వెంకటాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ మునిగంటి నరేంద్ర చారి డిమాండ్ చేశారు. రామప్ప దేవాలయం తెలంగాణకే గర్వకారణం!

**800 ఏళ్లకు పైబడిన చరిత్ర:**

కాకతీయుల కాలంలో 13వ శతాబ్దంలో నిర్మించిన రామప్ప దేవాలయం అద్భుతమైన శిల్పకళకు, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది.

**యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు:**

2021 జూలై 25న రామప్ప దేవాలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. ఈ గుర్తింపు తెలంగాణకే కాకుండా దేశానికే గర్వకారణం.

**పేలుళ్లతో ప్రమాదం పొంచి ఉందా?:**

ఓపెన్‌కాస్ట్ బొగ్గు తవ్వకాలలో భారీ పేలుళ్లు నిర్వహిస్తే వాటి ప్రకంపనలు, నేలలో మార్పులు, భూగర్భ జలాలపై ప్రభావం వంటి అంశాలు చారిత్రక కట్టడాల భద్రతకు సమస్యగా మారే అవకాశం ఉంది. దీనిపై నిపుణులతో సమగ్ర అధ్యయనం చేయించడం అత్యవసరం.

**రామప్ప చెరువు పరిరక్షణ అవసరం**

బొగ్గు తవ్వకాల వల్ల చెరువు నీటి వనరులు, భూగర్భ జలాలు, పరిసర పర్యావరణంపై ప్రభావం పడుతుందా అనే అంశాన్ని శాస్త్రీయంగా పరిశీలించాలి.

**పర్యాటక రంగంపై ప్రభావం**

రామప్ప దేవాలయం అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే చారిత్రక కట్టడం. దాని సహజ, చారిత్రక వాతావరణాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత.

మా ప్రధాన డిమాండ్లురామప్ప దేవాలయం, రామప్ప చెరువుకు హాని కలిగించే ప్రమాదం ఉన్న ఓపెన్‌కాస్ట్ తవ్వకాల ప్రతిపాదనను తక్షణమే పునఃపరిశీలించాలి. తవ్వకాల వల్ల కలిగే ప్రకంపనలు, పేలుళ్లు, భూగర్భ జలాల మార్పులపై స్వతంత్ర నిపుణుల కమిటీతో అధ్యయనం చేయించాలి. పర్యావరణ ప్రభావ అంచనా నివేదికను, వారసత్వ కట్టడాల భద్రతకు సంబంధించిన వివరాలను ప్రజలకు వెల్లడించాలి. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయం, చెరువుకు హాని కలిగే ప్రమాదం ఉందని అధ్యయనాల్లో తేలితే, సంబంధిత తవ్వకాలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం! ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం మన చరిత్రకు సజీవ సాక్ష్యం. బొగ్గు తవ్వకాల ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాల కంటే చారిత్రక వారసత్వ సంపదను కాపాడటానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజల ఆందోళనలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదు. రామప్ప దేవాలయం, రామప్ప చెరువు పరిరక్షణపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలి. మా డిమాండ్లను పట్టించుకోకపోతే భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రస్థాయిలో ఉద్యమం చేపడతామని మునిగంటి నరేంద్ర చారి హెచ్చరించారు. రామప్ప మన వారసత్వం దాని పరిరక్షణ మన బాధ్యత! రామప్పను కాపాడాలి ఓపెన్‌కాస్ట్ ముప్పును శాస్త్రీయంగా పరిశీలించాలి!

# దసరాకి ఊరెళ్తున్నారా ..... ఈ పనులు చేసి వెళ్లడం తప్పనిసరి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి.

**బాలానగర్ అక్టోబర్ 11 ( పీపుల్స్ న్యూస్)** దసరా పండుగ కోసమని చాలా మంది ప్రజలు నగరాలు, పట్టణాలు విడిచి స్వగ్రామాలకు వెళ్తుంటారు. ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోతున్నారు. ఇటీవలి కాలంలో తాళం వేసిన ఇండ్లే టార్గెట్ చేసి నగరంలో పలుచోట్ల చోరీలకు పాల్పడుతున్నారు. విలువైన వస్తువులు, నగదు దోచుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో పండగకు సొంతూర్లకు వెళ్లే ప్రజలకు బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి కొన్ని సూచనలు, జాగ్రత్తలు జారీ చేశారు. దొంగల బారిన పడకుండా వీటిని తప్పని సరిగా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు ఏసీపీ నరేష్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఊరికి వెళ్లినపుడు తప్పనిసరిగా సమీప పోలీస్ స్టేషన్లలో సమాచారం అందించాలని, దీని వల్ల పెట్రోలింగ్ పోలీసులు సంబంధిత నివాస గృహాలపై ప్రత్యేక నిఘా పెడుతారని స్పష్టం చేశారు. అలాగే ఇరుగు పొరుగుకు కూడా సమాచారం ఇవ్వాలని, మీ ఇంటికి సంబంధించి ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే మీకు తెలియజేయాలని విజ్ఞప్తి చేయాలని సూచించారు. ఊరికి వెళ్లేటప్పుడు ఎక్కువ బంగారం, డబ్బు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో పెట్టుకోవాలని, బీరువాలో విలువైన వస్తువులుంటే వాటి తాళాలు ఇంట్లో పెట్టకుండా వెంట తీసుకెళ్లాలని చెప్పారు. మీరు ఊరు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని, నేరగాళ్లు తెలుసుకుని, మీ ఇల్లు ఖాళీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇంట్లో లైట్లు వేసి ఉంచాలని, తాళం బయటికి కనిపించకుండా డోర్ కర్టెన్ వేయాలని, ఇంట్లో, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు, అందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానితులపై నిఘా ఉంచాలని, అలాంటి వారి గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాలపైనా అలర్ట్‌గా ఉండాలని, పండగ పేరిట వచ్చే ఆన్‌లైన ఆఫర్ల లింకులతో మోసపోవద్దని, బ్లూ కలర్ లింకులు అస్సలు ఓపెన్ చేయవద్దని, లాటరీ తగిలిందని, తక్కువ ధరకు గిఫ్ట్ వచ్చిందని వచ్చే మెస్సేజ్‌ను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ నేరానికి గురై డబ్బులు పోగొట్టుకున్నట్టయితే వెంటనే 1930కి ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. అత్యవసర సహాయం కోసం జాతీయ హెల్ప్‌లైన్ 112, 100కు కాల్ చేయాలని, పోలీసులకు ప్రజలు సహకరించాలని, పండుగను ఆనందోత్సాహంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి సూచించారు.



# పరస్పర గౌరవంతోనే ఆరోగ్యకరమైన బంధాలు

- కోపం, అహంకారం, ఆధిపత్య ధోరణులను విడనాడాలి
- 'స్టాండ్ విత్ హర్' చర్చావేదికలో డీజీ చారు సిన్హా






**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో అక్టోబరు 10 (పీపుల్స్ న్యూస్)** ఆరోగ్యకరమైన సంబంధాలకు పరస్పర గౌరవం, భావోద్వేగ నియంత్రణ ఎంతో అవసరమని సీఐడీ, ఏసీబీ, మహిళా భద్రత విభాగాల డీజీ చారు సిన్హా పేర్కొన్నారు. కోపం, అహంకారం, ఆధిపత్య ధోరణులతో కూడిన విషపూరిత పురుషాధిక్య భావజాలాన్ని విడనాడాలని సూచించారు. పురుషులు, మహిళలు పరస్పర పూరకాలని, ఎవరూ ఎక్కువ లేదా తక్కువ కాదని స్పష్టం చేశారు. 'స్టాండ్ విత్ హర్' ప్రచారంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని వీహబ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన ఎనిమిదో చర్చావేదికలో ఆమె మాట్లాడారు. వ్యక్తిగత ప్రవర్తనలో మార్పు తీసుకురావడం ద్వారా సమానత్వంతో కూడిన ఆరోగ్యకరమైన సంబంధాలను నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు.

**భావోద్వేగ నియంత్రణ అవసరం.**

వాదోపవాదాలు జరిగినప్పుడు భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు కొంత సమయం తీసుకోవడం మంచిదని అనూష సూచించారు. అయితే, తనకు సమయం అవసరమనే విషయాన్ని ఎదుటివారికి స్పష్టంగా తెలియజేయాలని, లేకపోతే అపార్థాలు ఏర్పడే అవకాశం ఉంటుందని వివరించారు. కుటుంబంలో, సమాజంలో కొనసాగుతున్న లింగ వివక్షకు సంబంధించిన పాత భావజాలాన్ని పురుషులతోపాటు మహిళలు గుర్తించి మార్చుకోవాలని నటి, యాంకర్ ఝాన్సీ సూచించారు.



**క్రీడలతో ఒత్తిడికి దూరం.**

కోపాన్ని నిర్మాణాత్మకంగా మళ్లించేందుకు క్రీడలు, శారీరక వ్యాయామాలు దోహదపడతాయని నటుడు వంశీ చాగంటి తెలిపారు. విభేదాలు తలెత్తినప్పుడు వాదనలో గెలవడం కంటే సంబంధాలను కాపాడుకోవడానికే ప్రాధాన్యమివ్వాలని కార్మిక శాఖ ప్రత్యేక కమిషనర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మహిళల అభిప్రాయాలు, అనుభవాలను తక్కువగా చూడటం, వారికి తెలిసిన విషయాలను సైతం అనవసరంగా వివరించే ధోరణులను గుర్తించి మార్చుకోవాలని వీహబ్ సీఈఓ సీత పల్లచొల్ల సూచించారు.

**లింగ సమానత్వమే లక్ష్యం.**

కోపం, అహంకారం, వివక్షాపూరిత ధోరణులను అధిగమించేందుకు పరస్పర చర్చలు, ఇతరుల అభిప్రాయాల పట్ల గౌరవం, స్వీయ నియంత్రణ అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం ద్వారా ప్రతి నెలా ఒక అంశంపై చర్చలు నిర్వహిస్తూ లింగ సమానత్వం, పరస్పర గౌరవం, సామాజిక మార్పుపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీఈడబ్ల్యూ, మహిళా భద్రత విభాగానికి చెందిన అనూష, నటి ఝాన్సీ, నటుడు వంశీ చాగంటి, వీహబ్ సీఈఓ సీత పల్లచొల్ల, ఐఏఎస్ అధికారి పమేలా సత్పతి, టీవీ9 సీనియర్ వార్తా వ్యాఖ్యాత దీప్తి వాజ్‌పేయి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా సెలవులు యథావిధిగా ప్రకటించాలి

- సాంకేతిక విద్యాశాఖ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే సెలవులు ఇవ్వాలి
- తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ డిమాండ్




**సిద్దిపేట, అక్టోబర్ 10 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సెలవులను యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, డీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎరవెల్లి జగన్ సాంకేతిక విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభం నుంచే పాలిటెక్నిక్ విద్యార్థులకు పండుగ సెలవులు ప్రకటించాలని కోరారు.సిద్దిపేట ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థినులతో కలిసి ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. బతుకమ్మ, దసరా సెలవులను తగ్గించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల సాంకేతిక విద్యాశాఖ అధికారుల సంకుచిత ధోరణికి నిదర్శనమని విమర్శించారు.ఇటీవల పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను స్కిల్ యూనివర్సిటీలో, శక్తి శాఖలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు ఉద్యమించారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో పండుగ సెలవుల తగ్గింపు విద్యార్థుల పట్ల కక్షసాధింపు చర్యగా భావించాల్సి వస్తోందని ఆరోపించారు. సెలవుల తగ్గింపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకుని, పండుగ ప్రారంభం నుంచే సెలవులు వర్తించేలా అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఇబ్బందులు రాష్ట్రంలోని అనేక పాలిటెక్నిక్ కళాశాలల్లో సొంత హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లు, ఇతర సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్నారని జగన్ తెలిపారు. ఆయా వసతి గృహాలకు సెలవులు ప్రకటించి, కళాశాలలకు సెలవులు ఇవ్వకపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల పరిస్థితిని, తెలంగాణ సాంస్కృతిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని వెంటనే సెలవులు ప్రకటించాలని కోరారు.విద్యార్థుల డిమాండ్‌ను పట్టించుకోకపోతే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం మరోసారి పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సామ అఖిల సోనురెడ్డి, సిద్దిపేట ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల జేఏసీ నాయకులు జనగామ అభిజ్ఞ, అఖిల, రజిత, రూబీనా విద్యార్థినులు పాల్గొన్నారు.

# నర్వలో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం:

**విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు అజిత సింహారెడ్డి పిలుపు**



**నర్వ అక్టోబర్10**
మండల కేంద్రంత్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదు (ఎన్రోల్మెంట్) మరియు పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజెపి నర్వ మండల అధ్యక్షుడు అజిత సింహారెడ్డి పిలుపునిచ్చారు.ఈ ఆదివారం (11-10-2026) ఉదయం 10:00 గంటలకు నర్వ మండల కేంద్రంలోని బిజెపి కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి గారి ఫామ్ హౌస్ వద్ద ఈ కీలక సమావేశం జరగనుంది.రేపు జరగబోయే ఈ ఎన్రోల్మెంట్ మరియు సన్నాహక సమావేశానికి నర్వ మండలంలోని బిజెపి ప్రధాన నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరై, సమావేశాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన కోరారు. పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియను గ్రామగ్రామాన వేగవంతం చేయడం మరియు ఎన్నికల వ్యూహాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు అజిత సింహారెడ్డి తెలిపారు.

# దౌల్తాబాద్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు.

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు.**



**దౌల్తాబాద్ అక్టోబర్ 10**
తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ ప్రారంభాన్ని సూచించే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. పూలతో పేర్చిన బతుకమ్మలతో మండల కేంద్రంలో పండుగ శోభ సంతరించుకుంది.ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను పూజిస్తూ, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మహిళలు ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేయడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు పేర్కొన్నారు.ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పండుగ సంబరాలు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా కొనసాగనున్నాయి. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

# లక్ష్మీదేవి పేటలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

- సంప్రదాయ దుస్తుల్లో మహిళల సందడి.
- వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు పరిశీలన











**(లక్ష్మీదేవి పేట) వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 ( పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేటలో బతుకమ్మ పండుగ తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండలంలో పండుగ వాతావరణం నెలకొంది అని అన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వాడలో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి,రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు అని అన్నారు. అనంతరం బతుకమ్మలను చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లతో లయబద్ధంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కోలాటాలు ఆడుతూ, డీజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు.చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించాయి. కాలనీలో ఎటుచూసినా పండుగ సందడి నెలకొనడంతో మహిళలు ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మ కంటి వంశవతి రమేష్ , ఉప సర్పంచ్ కొండ తిరుపతి, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థికి ఎమ్మెల్యే వేముల వీరేశం అండ:



**చిట్యాల : అక్టోబర్ 1౦ ):**
అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బూడిద శేఖర్ కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం అండగా నిలిచారు. చిట్యాల మున్సిపాలిటీ ఏడో వార్డుకు చెందిన శేఖర్ కుమార్తె సాద్విక వైద్య విద్య అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు, ఆమె మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ ఫీజు రూ. 1,20,000ను అందజేశారు. శేఖర్ మృతి అనంతరం ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న వేముల వీరేశం.. సాద్విక వైద్య విద్యకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని గతంలో హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం ఫీజును అందజేయడంతో పాటు, మిగిలిన నాలుగేళ్ల ఫీజును కూడా తానే చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సాద్వికను అభినందించిన ఎమ్మెల్యే, ఆమె బాగా చదువుకొని వైద్యురాలిగా ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తన కుమార్తె కూడా ఎంబీబీఎస్ చదువుతోందని పేర్కొంటూ, వైద్య విద్యకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నా, అవసరమైన సహాయం కావాలన్నా తన కుమార్తె విన్నుత్నను సంప్రదించాలని సూచించారు. అనంతరం విన్నుత్నను సాద్వికకు పరిచయం చేశారు. సాద్విక వైద్య విద్యకు ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో కనుల పండువగా 'ఎంగిలిపూల బతుకమ్మ' సంబరాలు..





**బాలానగర్ అక్టోబర్ 11 ( పీపుల్స్ న్యూస్)**
బాలానగర్ డివిజన్‌లో ఎంగిలిపూల బతుకమ్మ' వేడుకలు శనివారం నాడు అత్యంత ఘనంగా జరిగాయి. కూకట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్ప రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పులి శ్రీకాంత్ పటేల్, బాలానగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు మహిళలు, ఆడపడుచులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ వేడుకలకు మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఇందిరమ్మ చీరలు ధరించి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు.బాలానగర్ పరిసరాల నుంచి మహిళలు, ఆడపడుచులు తీరొక్క పువ్వులతో అద్భుతంగా అలంకరించిన బతుకమ్మలను ఇళ్ల నుంచి డప్పు చప్పుళ్ల మధ్య దుర్గామాత ఆలయం ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ఆవరణలో బతుకమ్మలను మధ్యలో ఉంచి, వృత్తాకారంలో తిరుగుతూ... 'చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడీ ముద్దుల గుమ్మా', 'మా తల్లీ బతుకమ్మ...' అంటూ శ్రావ్యంగా పాటలు పాడుతూ, ఉత్సాహంగా ఆడిపాడిన తీరు అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ బతుకమ్మ ఆటపాటలు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను సజీవంగా ఆవిష్కరించాయి.ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని, ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు ఇది ఎంతో ప్రత్యేకమైనది" అన్నారు. నేటి సంబరాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నాయని, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవితంలో ఒక అవిభాజ్య భాగం అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా, శాంతియుతంగా సాగేలా పర్యవేక్షించిన బాలానగర్ పోలీస్ ఎస్ఐలు మనోహర్ రెడ్డి, హాజీ మియా, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధికారప్రతినిధి మధు మోహన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు ఏరపుల మహేందర్, మహమ్మద్ హాజి, పులి శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, దాండు రవి గౌడ్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ

**తుర్కపల్లి, అక్టోబర్ 10**
తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. పూలను పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రకృతిలో పూలు అంతర్భాగమని, బతుకమ్మ పండుగ ప్రకృతిలో మానవులకు ఉన్న అనుబంధాన్ని చాటి చెబుతుందని, ఇలాంటి పండగల ద్వారా సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు

# 'ఇది డిక్టేటర్‌షిప్'-మోదీ సర్కార్‌పై అభిజీత్ దీప్కే తీవ్ర విమర్శలు



**న్యూ ఢిల్లీ :** సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబయి నుంచి ఢిల్లీ విమానాశ్రయం చేరుకున్న ఆయన్ను విమానంలోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీప్కేతో పాట సౌరవ్‌దాస్, అశుతోశ్ రంకాను సైతం అదుపులోకి తీసుకు న్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను సీజేపీ మాధ్యమాల్లో పోస్టు చేసింది. మోదీ ప్రభుత్వం నియంతృత్వ పోకడతో ప్రవర్తిస్తోం దని, ఇది డిక్టేటర్‌షిప్ అని అభిజీత్ దీప్కే విమ ర్శించారు. తాము అరెస్టు కావడానికి వచ్చా మని, తమను అరెస్టు చేయండని దీప్కే పోలీసులతో అన్నట్లు వీడియోలో ఉంది. దీప్కే సహా ఇతర నేతల నిర్బంధాన్ని సీజేపీ తీవ్రంగా ఖండించింది. జంతర్‌మంతర్ వద్దకు తమ నేతలు వెళ్లకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం తమ నేతలను అదుపులోకి తీసుకున్నారని ఆరోపించింది. ఇది పౌర హక్కుల ఉల్లంఘన అని మండిపడింది. అదుపులోకి తీసుకున్న తమ ముగ్గురు నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అటు ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయ పరిసరాల్లో భారీగా కేంద్ర బలగాలను మోహరించారు. అంతకుముందు ముంబయిలో మీడియాతో మాట్లాడిన దీప్కే ప్రధాని నరేంద్ర మోదీ నియంతలా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. జెన్ జీ అంటే ప్రధాని మోదీకి ఎందుకంత భయమో అర్థం కావడం లేదని అన్నారు. రైళ్లు, మెట్రో సేవలను నిలిపివేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఆర్టికల్ 19 ప్రకారం ప్రజాస్వామ్య, శాంతియుత మార్గంలో ఆందోళన చేసే హక్కు తమకుందని అన్నారు. అరెస్టుకు సిద్ధంగా ఉన్నామని, తమపై ఉపా, ఎన్ఎస్ఏ లాంటి చట్టాలు ప్రయోగించినా లెక్కచేయమని తేల్చి చెప్పారు. దేశంలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు."దేశ యువత, ప్రజలు అంటే ప్రధాని మోదీకి ఎందుకంత భయమో అర్థం కావడం లేదు. రైళ్లు, మెట్రో సేవలను పూర్తిగా నిలిపివేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి, రోడ్లను దిగ్బంధించారు. జమ్మూకశ్మీర్ నుంచి ఆర్మీని, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల నుంచి సీఆర్పీఎఫ్ బలగాలను రప్పించి ఢిల్లీలో మోహరించారు. దేశ పౌరులపై నరేంద్ర మోదీ, అమిత్ షా యుద్ధం చేయాలనుకుంటున్నారా? జ్ఞానేశ్ కుమార్‌పై అంత ప్రేమ ఎందుకు? ఆయన(సీఈసీ) కోసం సొంత పౌరులపైనే పోలీసులను ప్రయోగిస్తారా? ప్రజలు ఇకపై ఓటు వేయరని ప్రధాని మోదీ భయపడుతున్నారు. రైళ్లలో ప్రయాణిస్తున్న వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. నిరసనల్లో పాల్గొనవద్దని మైకుల ద్వారా ప్రకటనలు చేస్తున్నారు. ఢిల్లీ పోలీసులు ఇళ్ల వద్దకు వెళ్లి ఆందోళనలకు వెళ్లొద్దని చెబుతున్నారు. మేము ఎందుకు నిరసన తెలపకూడదు? అది మా ప్రాథమిక హక్కు."

## మమతా బెనర్జీ, కేజ్రీవాల్, దీప్కే.. ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న ప్రముఖులు వీరే





**ఢిల్లీ :** సీజేపీ ఆందోళన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు పలువురు ప్రముఖుల్ని అదుపులోకి తీసుకుంటున్నారు. ఢిల్లీలోనే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో అక్కడి పోలీసులు అనేక మందిని అదుపులోకి తీసుకున్నారు. తాజాగా ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ సహా పలువురు ప్రముఖుల్ని అదుపులోకి తీసుకున్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ సీజేపీ శనివారం ఆందోళనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా.. ఎలాంటి ఉద్రిక్తతలు, ఘర్షణ తలెత్తకుండా అనేక చోట్ల కీలక నేతల్ని అరెస్టు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నుంచి ఈ అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఇప్పటివరకు అరెస్టైన ప్రముఖులు వీరే. శనివారం మధ్యాహ్నం జంతర్ మంతర్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన.. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌తోపాటు ఆ పార్టీ కీలక నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్, దుర్గేష్ పాఠక్ సహా పలువురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.ఢిల్లీ నగరం నడిబొడ్డున అంతర్జాల సేవలను బంద్ చేయడాన్ని మరింత దిగజారుడు చర్యగా థరూర్ అభివర్ణించారు. ప్రజలు నిరసన తెలిపేందుకు ఉద్దేశించిన జంతర్ మంతర్ మార్గాలను మూసివేయడాన్ని తప్పుబట్టిన ఆయన..ఎమర్జెన్సీని గుర్తుచేసేలా 'ఎమర్-జెన్‌జీ ఉందంటూ ప్రభుత్వ తీరుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఢిల్లీలో ఆంక్షలపై శశి థరూర్ ఆగ్రహం.. 'ఎమర్-జెన్‌జీ' అంటూ విమర్శలు



**ఢిల్లీ:**ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసన నేపథ్యంలో పోలీసులు ఆంక్షలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణపై ప్రజలకున్న సందేహాలను నివృతి చేయాల్సింది పోయి, రాజధానిని దిగ్బంధించడం మరిన్ని అనుమానాలకు తావిస్తుందని ఆయన విమర్శించారు. ఎన్నికల నిష్పాక్షికతపై విశ్వాసం ఉన్న ప్రభుత్వం.. ప్రజల ప్రశ్నలకు సమాధానాలివ్వాలే తప్ప వారిపై లాఠీలు ఎత్తడం ఏమాత్రం సరికాదని ఎక్స్ వేదికగా మండిపడ్డారాయన.కాగా.. జంతర్ మంతర్ వద్ద ప్రధాన సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ తలపెట్టిన నిరసనను అడ్డుకునేందుకు పోలీసులు పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పలు పార్టీ నేతలు, వందలాది మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఢిల్లీలో పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు శశి థరూర్. నగరంలో కొద్దిపాటి దూరంలో ప్రతిచోటా తనిఖీ కేంద్రాలు, బారికేడ్లు, రోడ్లపై స్పైక్ స్ట్రిప్స్(ఇనుప మేకుల్లాంటివి) ఏర్పాటు చేశారన్నారు. సుమారు 22 వేల మంది పోలీసులు, పారా మిలటరీ సిబ్బందిని మోహరించడం సహా 250 రైళ్లను రద్దు చేశారని, 45 మెట్రో స్టేషన్లను మూసివేశారని పేర్కొన్నారు. పలువురు యువతను ఇళ్లు, వీధుల్లో నుంచే అదుపులోకి తీసుకొంటున్నారని కూడా తెలుస్తోందని చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణపై పోలీసుల ఉక్కుపాదం

■ సర్వే నంబర్ 307లో ఆక్రమణల ఆరోపణలు.. ఇద్దరు నిందితులు రిమాండ్‌కు

■ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: జగద్గిరిగుట్ట ఎస్‌హెచ్‌ఓ





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 10 (పీపుల్స్ న్యూస్)**

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పోలీసు శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించినా, కబ్జాలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తప్పవని జగద్గిరిగుట్ట పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సర్వే నంబర్ 307లో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమిస్తున్నారనే ఆరోపణలపై రాజు, రాజేందర్ అనే ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి, అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సర్వే నంబర్ 307లో ఉన్న ప్రభుత్వ భూమిని రాజు, రాజేందర్ అనే వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు రావడంతో ఈ నెల 5వ తేదీన వారిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి తదుపరి చర్యలు చేపట్టిన పోలీసులు అక్టోబర్ 8వ తేదీన ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు.

-- ప్రభుత్వ భూములను కాపాడటమే లక్ష్యం.

ప్రభుత్వానికి చెందిన భూములు ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగపడేలా వాటిని పరిరక్షించడం అత్యంత ముఖ్యమని పోలీసుల హెచ్చరిక స్పష్టం చేస్తోంది. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించడం, కబ్జా చేయడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడవద్దని పోలీ సులు సూచిస్తున్నారు. ప్రభుత్వ భూముల విషయంలో చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు సంబంధించి ఎలాంటి అక్రమాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పేర్కొన్నారు.

## సీజేపీ నిరసనల బాధ్యతలు అజింక్య షిండేకు.



**న్యూఢిల్లీ:** సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆయన బృందాన్ని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్లాన్ 'బి'ని సీజేపీ అమలు చేయనున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను ఆ పదవి నుంచి తొలగించాలన్న డిమాండ్‌తో శనివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తలపెట్టిన నిరసనల బాధ్యతను కీలక సభ్యుడైన అజింక్య షిండేకు అప్పగించింది. దీంతో అభిజీత్ దిప్కే గైర్హాజరీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ఆందోళనకు నాయకత్వం వహించనున్న ఆయన ఎవరు అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.కాగా, మహారాష్ట్రలోని తీరప్రాంత పట్టణమైన అలీబాగ్‌కు చెందిన అజింక్య షిండే చాలా ఏళ్లుగా అభిజీత్ దీప్కేకు సన్నిహితుడు. 2016లో గోవాలో దీప్కేను మొదటిసారి ఆయన కలిసినట్లు సమాచారం. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జాతీయ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా అజింక్య షిండే ఉన్నారు. సీజేపీ ముంబై విభాగంలో కీలక వ్యక్తి. ఈ నెల ప్రారంభంలో ముంబైలో జరిగిన 'ప్రెజర్ గ్రూప్' ఆందోళన కార్యక్రమానికి ఆయన నిర్వాహకుడిగా వ్యవహరించారు.

# జ్ఞానేశ్ కుమార్ వెళ్లిపోతారు మోదీ ప్రభుత్వం వెళ్లిపోతుంది



**న్యూ ఢిల్లీ :**కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెళ్లిపోతారని, అలాగే మోదీ ప్రభుత్వం కూడా వెళ్లిపోతుందని ఆరోపించారు. అప్పుడే ప్రజాస్వామ్య పునరుద్ధరణ మొదలవుతుందని అన్నారు. ఈ మేరకు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఇండియా బ్లాక్ ఎంపీలను ఉద్దేశించి తాను చేసిన ప్రసంగం వీడియో క్లిప్‌ను రాహుల్ గాంధీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.ఈ వివాదం కేవలం సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు మాత్రమే పరిమితం కాలేదని, దీని వెనుక చాలా లోతైన సమస్య దాగి ఉందని రాహుల్ గాంధీ అన్నారు. అందువల్ల ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించడమే దీనికి ఏకైక పరిష్కారమని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలు గత కొన్ని రోజులుగా చేస్తున్న తరహా ఆందోళనలను ఇలాగే కొనసాగిస్తే, ప్రస్తుతం అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని స్పష్టం చేశారు.మోదీ, షా కలవరానికి గురయ్యారు : జైరాం రమేశ్

మరోవైపు, యువత చేపట్టిన శాంతియుత నిరసనతో ప్రధాని మోదీ-హోం మంత్రి అమిత్ షా ద్వయం తీవ్ర ఆందోళన, కలవరానికి గురయ్యారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని, నమ్మకాన్ని పునరుద్ధరించడానికి ఇది వరకే దాదాపు 14 కోట్ల మంది భారతీయుల ఓటు హక్కును దూరం చేసిన ఎస్ఐఆర్ ప్రక్రియను సస్పెండ్ చేయడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ ఒక దుర్భేద్యమైన కోటగా మారిందని, సాయుధ దళాలు నగరం నలుమూలలా ఉన్నాయని అన్నారు.దేశంలో మోదీ ప్రభుత్వం బ్లాక్ ఎమర్జెన్సీ విధించింది : ఆప్సీజేపీ నిరసనలో పాల్గొనేందుకు జంతర్ మంతర్ వద్దకు వచ్చిన పలువురు నిరసనకారులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) స్పందించింది. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో 'బ్లాక్ ఎమర్జెన్సీ' విధించిందని ఆరోపించింది. కేవలం ఒక్క వ్యక్తిని రక్షించడం కోసమే మెట్రో స్టేషన్లను మూసివేసి, రైళ్లను రద్దు చేసిందని మండిపడింది. ఈ మేరకు ఆప్ ఎమ్మెల్యే గోపాల్ రాయ్ పేర్కొన్నారు."కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించకుండా, కేంద్రం దేశంలో బ్లాక్ ఎమర్జెన్సీని ప్రకటించింది. జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీని ఒక కంటోన్మెంట్‌గా మార్చేసింది. కానీ ఇది గుర్తుంచుకోండి. మీరు ఎంత బలప్రయోగం చేసినా ఈ ఉద్యమాన్ని అణచివేయలేరు" అని గోపాల్‌మారిందని, సాయుధ దళాలు నగరం నలుమూలలా ఉన్నాయని రాయ్ విలేకరులతో వ్యాఖ్యానించారు' ఢిల్లీలో భయానక వాతావరణం'నిరసనకారులు తమ సమస్యలను అహింసా మార్గంలో మాత్రమే లేవనెత్తాలనుకుంటున్నారని ఢిల్లీ ఆప్ చీఫ్ సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం భారీగా భద్రతా బలగాలను మోహరించి భయానక వాతావరణాన్ని సృష్టిస్తోందని మండిపడ్డారు. బలవంతంగా జెన్‌జీని మౌనంగా ఉంచలేరని, దేశ యువతతో మాట్లాడాలని సూచించారు.

## అర్ధరాత్రి 500 మంది విద్యార్థులకు హెయిర్ కట్.. గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్‌లో దారుణం..!



**మహారాష్ట్ర :**ఓ ప్రభుత్వ పాఠశాల యాజమాన్యం అర్ధరాత్రివేళ 500 మంది విద్యార్థులకు బలవంతంగా హెయిర్ కట్చేసింది. ట్రిమ్మర్‌లలో ఛార్జింగ్ అయిపోవడంతో కొందరికి సగం కటింగ్ చేసి వదిలేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో పాఠశాల యాజమాన్యం తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా జంభుల్‌ఘాట్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఈ చర్యపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యార్థులకు నిద్రచెడగొట్టి మరీ ఆదరాబాదరాగా ఈ చర్యకు పాల్పడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనపై పాఠశాల సూపరింటెండెంట్ ప్రశాంత్ మేశ్రామ్ స్పందిస్తూ.. విద్యార్థుల మేలు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వర్షాకాలంలో వారి జుట్టు కత్తిరించలేదని, ఎండల కారణంగా బయట ఆడుకుని సరిగా తలస్నానం చేయకపోవడంతో చుండ్రు, ఇతర చర్మ సమస్యలు పెరిగాయని తెలిపారు. అందుకే ఈ చర్య తీసుకున్నామని చెప్పారు. సగం కత్తిరించిన ఫొటోలు వైరల్ కావడంతో విమర్శలు వచ్చాయని, విమర్శలు మరింత పెరుగవద్దనే ఉద్దేశంతోనే అర్ధరాత్రి కటింగ్‌లు పూర్తిచేయాల్సి వచ్చిందని తెలిపారు.

# జంతర్ మంతర్ నిరసనలకు 'అజింక్య' నాయకత్వం



**న్యూ ఢిల్లీ :**జంతర్ మంతర్ 2.0 నిరసనలకు ఇకపై అజింక్య శిందే నాయకత్వం వహిస్తారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే శనివారం ప్రకటించారు. తాము పోలీసుల నిర్బంధంలో ఉన్నంత కాలం కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్?కు వ్యతిరేకంగా జరిగే నిరసనలు, సీజేపీ ఇన్?ఛార్జ్? అజింక్య శిందే నాయకత్వంలోనే జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. "నన్ను అరెస్టు చేస్తారని ముందే ఊహించాను. అందుకే శుక్రవారం రాత్రి అజింక్య శిందే ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తాడని స్వయంగా చెబుతూ ఓ వీడియో రికార్డు చేశాను. అందుకే ఈ వీడియో చూస్తున్న వాళ్లు అజింక్య శిందేను అనుసరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను" అని అభిజీత్ దీప్కే ఎక్స్ వేదికగా శనివారం తెలిపారు.పోలీసుల నిర్బంధంలో దీప్కేముంబయి నుంచి దిల్లీలోని జంతర్ మంతర్‌కు వెళ్తున్న అభిజీత్ దీప్కేను శనివారం విమానంలోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు సీజేపీ నేతలు సౌరవ్ దాస్?, అశుతోష్? రంకా పోలీసుల అదుపులోనే ఉన్నారు. వీరిని విమానాశ్రయం నుంచి నేరుగా ఓ అజ్ఞాత ప్రాంతానికి తరలించారు.ఎమర్జెన్సీ కన్నా దారుణంసీజేపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజేపీ తలపెట్టిన నిరసనలను అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం 'ఎమర్జెన్సీ కన్నా దారుణమైన నిర్బంధం' పెడుతోందని విమర్శించారు. బొద్దింకలను చూసి ప్రధాని మోదీ భయపడుతున్నారని అన్నారు. "ఇది ఎమర్జెన్సీ కన్నా దారుణం. మనం మోదీ సంపూర్ణ నియంతృత్వంలో బతుకుతున్నాం. విమానం దిగిన వెంటనే బొద్దింకలను అరెస్టు చేయడం, ప్రధాని మోదీకి ఉన్న భయాన్ని చూపిస్తుంది. కేవలం ఓటు చోరీ ద్వారా ఎన్నికల్లో గెలిచామని మోదీకి తెలుసు. ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అణచివేసి తన మోసాన్ని కాపాడుకోవడానికి కంకణం కట్టుకున్నారు. ఏదైమైనా సీఈసీ జ్ఞానేశ్ వెళ్లాలి. అలాగే మోదీ కూడా" అని కేజ్రీవాల్? ఎక్స్?లో ఓ పోస్టు పెట్టారు.సీజేఐ జోక్యం చేసుకోవాలి!శనివారం సుప్రీంకోర్టు ప్రాంగణంలో సీజేపీకి మద్దతుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న న్యాయవాదులను పోలీసులు నిర్బంధించడంపై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్? తీవ్రంగా స్పందించింది. పోలీసులు మితిమీరిన బలప్రయోగం చేశారన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరింది. ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న న్యాయవాదుల ఆచూకీ, భద్రత నిర్ధరించడం కోసం, వారికి న్యాయ సహాయం అందేలా

# సంపాదకీయం

# టెకీలకు షాక్.. ట్రంప్ ఎన్నికల 'ట్రిక్'



అమెరికన్ల ఉద్యోగాలను కొల్లగొడుతున్నారని, హెచ్1బీ వీసా నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారని తదితర ఆరోపణలతో మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ సహా మొత్తం ఎనిమిది ఐటి దిగ్గజాలపై అమెరికా ప్రభుత్వం వేటువేసింది. గ్రీన్ కార్డు మంజూరు ప్రక్రియలో అత్యంత కీలకమైన పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ (పర్మ్) నుంచి ఈ సంస్థలను సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ సస్పెన్షన్ తక్షణమే అమలు లోకి వస్తుందని ప్రకటించింది. ఇకపై ఈ సంస్థల నుంచి కొత్త పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తులను స్వీకరించబోమని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ప్రాసెసింగ్ కూడా నిలిపివేస్తున్నామని స్పష్టంచేసింది. దీనివల్ల అమెరికాకు చేకూరే ప్రయోజనం కన్నా నష్టమే ఎక్కువవుతుంది. 'మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా' (మాగా) నినాదాన్ని ట్రంప్ పదేపదే వల్లిస్తుంటారు. అమెరికన్లలో ఇతర దేశాల నిపుణులపై ద్వేషం పెరిగేలా రెచ్చగొడుతుంటారు. ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలు రానున్న ఎన్నికల్లో ఓట్ల బ్యాంకును కొల్లగొట్టడానికే తప్ప మరి దేనికీ కాదు. అమెరికాకు వచ్చే వీసాదారులను 'వెట్టి చాకిరీ చేసే సేవకులుగా' అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నిందించడం అమెరికా గత చరిత్రను విస్మరించడమే అవుతుంది. అనేక తరాల వలసదారుల తమ శ్రమను పండించి, వ్యాపార నైపుణ్యాన్ని ప్రదర్శించి, నూతన ఆవిష్కరణలద్వారా అమెరికా అభివృద్ధికి, సంపద పెరగడానికి ఎంతో దోహదం చేశారు. గతంలో భారతీయులు మారిషస్, ఫిజీ, కరేబియన్ దీవులు, దక్షిణాఫ్రికా వంటి విదేశాల్లో ఒప్పంద కార్మికులుగా, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. నేడు నైపుణ్యం కలిగిన భారతీయ నిపుణులు అమెరికాలో పనిచేయడం వల్ల భారతీయులకు మాత్రమే కాకుండా, అమెరికా కంపెనీలు, అక్కడి ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం కలుగుతుంది. ఇరు దేశాలకు లాభం చేకూర్చే ఈ రంగంలో అమెరికా తీసుకున్న కొన్ని చర్యలు తమ ఉమ్మడి లక్ష్యాలకు అనుకూలంగా లేవని భారత్ స్పష్టం చేసింది. భారతీయ ఐటి నిపుణులపై తీసుకునే చర్యలు ఇరుదేశాల సంబంధాలు, ఆర్థిక ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని హెచ్చరించింది. ఏదేమైనా అమెరికా ఐటి దిగ్గజాలపై వేటువేయడం సర్వత్రా ప్రతికూలత కనిపిస్తోంది. అయినా అమెరికా తన విధానం మార్చుకున్నట్టు లేదు. 2009 నుంచి ఈ ఎనిమిది కంపెనీలు దాదాపు 30లక్షల మంది విదేశీ వర్కర్ల కోసం రెక్వెస్ట్‌లు పెట్టాయని, 2.30 లక్షలకు పైగా హెచ్1 బీ వీసాలు, లక్షకు పైగా శాశ్వత లేబర్ సర్టిఫికేషన్లు పొందాయని లేబర్ సెక్రటరీ తెలిపారు. వీరి నియామకాల వల్ల లక్షలాది మంది స్థానిక అమెరికన్లు ఉద్యోగాలు కోల్పోయారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు అమెరికాలో గ్రీన్ కార్డ్ ఆశిస్తున్న వేలాది మంది భారతీయ టెక్ ప్రొఫెషనల్స్ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ఎంప్లాయర్ స్పాన్సర్డ్ గ్రీన్‌కార్డ్ ప్రాసెస్‌లో 'పర్మ్' తొలిమెట్టు. ఇప్పుడు దానిపైనే నిషేధం పడడంతో భారత దిగ్గజ కంపెనీల్లో పనిచేస్తూ అమెరికాలో స్థిరపడాలనుకునే నిపుణులకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది. వేగవంతమైన లేబర్ సర్టిఫికేషన్ కోసం 2005లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జిడబ్లు బుష్ యంత్రాంగం పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ (పర్మ్) ప్రక్రియను అమలు లోకి తెచ్చింది. దీని ద్వారా అమెరికా సంస్థలు విదేశీ ఉద్యోగులకు గ్రీన్ కార్డ్ కోసం స్పాన్సర్ చేయవచ్చు. అయితే ఏదైనా ఒక ఉద్యోగానికి అర్హులైన అమెరికన్లు అందుబాటులో లేరని, విదేశీ కార్మికులను నియమించుకోవడం వల్ల స్థానిక ఉద్యోగుల వేతనాలపై ప్రతికూల ప్రభావం పడదని అమెరికా కార్మిక శాఖ ధ్రువీకరించాల్సి ఉంటుంది. హెచ్1 బీ అనేది తాత్కాలిక పని వీసా. సాధారణంగా గరిష్టంగా 6ఏళ్ల వరకు అమెరికాలో ఉండేందుకు అవకాశం కల్పిస్తుంది. అమెరికాలో హెచ్1 బీ వీసాలపై ఉంటూ శాశ్వత నివాస హోదా (గ్రీన్ కార్డు) కోసం కంపెనీల స్పాన్సర్ షిప్‌లపై ఆధారపడి వేలాది మంది భారతీయ ఐటి నిపుణులకు ఇది భారీ ఎదురు దెబ్బ. ఈ సస్పెన్షన్ వల్ల ప్రస్తుతం హెచ్1 బీ వీసా రద్దు కాకపోవచ్చు. కానీ వారు గ్రీన్ కార్డు దిశగా ముందడుగు వేసే మార్గానికి ఆటంకం ఏర్పడుతుంది. శాశ్వత నివాస అవకాశాలు లేకపోతే విదేశీ ప్రతిభావంతులను నియమించుకోవడం కంపెనీలకు కష్టతరమవుతుంది. తత్ఫలితంగా సుదీర్ఘకాలంపాటు భారతీయులు తాత్కాలిక వీసాల పైనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విదేశీయులకు వీసాల వల్ల అమెరికన్లకు అన్యాయం జరుగుతోందని, స్థానికుల ఉద్యోగాలు దెబ్బతింటున్నాయన్న వాదనతో ట్రంప్ యంత్రాంగం కఠిన నిర్ణయాలు తీసుకుంది. స్థానిక అర్హులైన నిపుణులు దొరకలేదంటూ 2025లో మైక్రోసాఫ్ట్ 6000 మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించిందని, అదే సమయంలో ఆ సంస్థ 6000 కంటే ఎక్కువ హెచ్1 బీ వీసా అనుమతులు పొందిందని, 3682 పర్మ్ దరఖాస్తులు చేసిందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మండిపడడం గమనార్హం. అందులో దాదాపు 1000 పోస్టులు గతంలో తొలగించిన అమెరికన్ ఉద్యోగుల పొజిషన్లేనని ధ్వజమెత్తారు. ఉద్యోగ ప్రకటనలను పరిమితంగా ఇచ్చి, స్థానికులు దొరకలేదనే నెపంతో విదేశీయులను నియమించుకుంటున్నారని ఆరోపించారు. యేల్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, కాల్టెక్ సహా మొత్తం 9 ప్రధాన విశ్వవిద్యాలయాలు రీసెర్చి స్కాలర్ల కోసం జే1 వీసా ప్రోగ్రామ్‌ను ఉపయోగించుకుంటున్న తీరుపై కూడా ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ దర్యాప్తునకు ఆదేశించారు. ఈ విశ్వవిద్యాలయాలు జె 1 వీసాలను మరీ ఎక్కువగా వాడుకుంటున్నాయని, అమెరికా గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధకుల వేతనాలకు గండి కొట్టేందుకు వాటిని దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు.

# ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తినడం మానేస్తే.. ఆరోగ్యానికే ముప్పు!



**న్యూఢిల్లీ:** ఉరుకుల పరుగుల ఉదయంలో చాలామంది బ్రేక్ ఫాస్ట్ మానేస్తున్నారు. ఇది కేవలం ఆకలి విషయం కాదు, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. ఫురుకావా న్యూట్రిషన్ అండ్ హెల్త్ స్టడీలో 700 మందికి పైగా ఉద్యోగులను గమనించగా వారంలో ఒకసారి కంటే తక్కువ బ్రేక్ ఫాస్ట్ తినే వారిలో డిప్రెషన్ లక్షణాల ముప్పు రోజూ తినే వారి కంటే చాలా ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఆహార నాణ్యత, వ్యాయామం, నిద్ర వంటి అంశాలను లెక్కలోకి తీసుకున్నా ఈ సంబంధం అలాగే ఉంది.

# 'హిందూ సంస్కృతి' ఇదేనా?



సంఘ్ పరివారీయులు, బిజెపి వారు హిందూయిజమనేది ఒక మతం కాదని, అది ఒక సంస్కృతి అని చెప్తుంటారు. ఆ మాటకు నిర్వచనాలు ఏమిటన్నది అట్లుంచితే, ప్రస్తుతం తీవ్ర వివాదాస్పదంగా మారిన ఓటర్ జాబితాల సవరణ ప్రక్రియ (సర్) సందర్భంగా, ఈ హిందూ సంస్కృతీవాదుల వైఖరి ఏమిటన్నది ప్రశ్నార్థకమవుతున్నది. ప్రజాస్వామిక వ్యవస్థలకు, నియంతృత్వ వ్యవస్థలకు ప్రధాన మైన తేడా ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండటం, దానిని అతడు లేదా ఆమె స్వేచ్ఛగా వినియోగించుకోగలగటం. అటువంటి స్వేచ్ఛాయుతమైన ఎన్నికల ద్వారా ఎవరు గెలుస్తారన్నది వేరే విషయం. కాని, అటువంటి ఓటు హక్కు లేకుండా చేసినపుడు ఆ వ్యవస్థ ప్రజాస్వామికం కాజాలదు. ఇక్కడ ప్రశ్న, హిందూ సంస్కృతి అనబడేది ప్రజల ప్రజాస్వామిక హక్కును బలపరిచేదా, లేక భంగపరిచేదా? మనం బిజెపి ద్వారా గాని, సంఘ్ పరివార్ ద్వారా గాని వింటున్న మాటలు, చూస్తున్న చర్యలు ప్రజల ప్రజాస్వామికమైన మౌలిక ఓటు హక్కును పరిరక్షిస్తున్నాయా, లేక హరిస్తున్నాయా? బిజెపి, సంఘ్ పరివార్‌లు రాజకీయ అధికారాన్ని కోరుకోవటంలో ఎవరు అభ్యంతర పెట్టగలిగింది ఏమీ లేదు. 1925 లో ఏర్పడిన ఆర్‌ఎస్‌ఎస్ తనకు ప్రత్యక్ష రాజకీయాలతో నిమిత్తం లేదని, కేవలం భావజాల వ్యాప్తి ద్వారా హిందువులను సంఘటితపరచి ఈ దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చగలమన్నది. అది వారి స్వేచ్ఛ. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఆలోచనలను మార్చుకుని, మొదట జనసంఘ్, తర్వాత బిజెపిల స్థాపనలను అనుమతించింది. అది కూడా వారి స్వేచ్ఛ. మారుతున్న పరిస్థితులను బట్టి ఆలోచనలను మారుకునే స్వేచ్ఛ ఎవరికైనా ఉంటుంది. అయితే ఈ మార్పులలో గమనించవలసింది, స్వాతంత్ర్య ఆరంభం నుంచే ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థగా మారిన భారత దేశంలో రాజకీయ పార్టీగా ఏర్పడి ఎన్నికల ప్రక్రియలోకి మారడమంటే, అధికారం కోసం ఓటును మౌలిక సాధనంగా గుర్తించటమన్నమాట. ప్రతి పౌరునికి ఓటు హక్కు, ఆ హక్కును స్వేచ్ఛగా వినియోగించటం అనే సూత్రాలకే కట్టుబడి ఉండటమన్నమాట. అందుకు అనుగుణంగా దశాబ్దాల పాటు వ్యవహరించిన జనసంఘ్, బిజెపిలు రాష్ట్రాలలో, కేంద్రంలో పలుమార్లు అధికారానికి వచ్చాయి కూడా. కొన్ని సార్లు స్వయంగా, కొన్ని సార్లు ఇతరులతో కలిసి. మొత్తం మీద ఇదంతా ప్రజాస్వామ్యబద్ధమే. ఇదంతా ప్రజా స్వామ్య విధివిధానాలు, సంస్కృతికి అనుగుణమైన హిందూ సంస్కృతి అని మాటవరసకు అనుకుందాము. పరివారీయులు హిందూ సంస్కృతి అని హిందూత్వ అని చెప్పేదానిలో ఇతర కోణాలు అనేకం ఉన్నాయి. కాని, ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అనే కోణానికి పరిమితమై చూసినపుడు, ఆ పరిమితార్థంలో రెండింటికి వైరుధ్యం అనదగ్గది కనీసం ఇంతకుముందు దశాబ్దాలలో కనిపించలేదు.

అటువంటిది ఇపుడు ఉన్నట్లుండి వైరుధ్యం తలెత్తుతున్నది. తీవ్ర వైరుధ్యం. అసలు ప్రజా స్వామిక వ్యవస్థనే భంగపరచగలిగినంత ప్రమాదకర వైరుధ్యం. ఈ వాదన ఆల్జీబ్రా వలె, సంస్కృత సమాసం వలె, కొంత గజిబిజిగా తోచవచ్చు. కనుక, సూటిగా చెప్పాలంటే, 'సర్' పేరిట ఓటర్ జాబితాల సవరణను మోడీ ప్రభుత్వం ఎన్నికల సంఘ ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ ద్వారా జరిపిస్తున్న తీరు వల్ల అసలు దేశ ప్రజాస్వామ్యంతోనే వైరుధ్యం మొదలైంది. ఈ కార్యక్రమం అంతటి వెనుక మోడీ అధికార దాహమే గాక, సంఘ్ పరివార్ అధికార దాహం కూడా ఉన్నదనే అనుమానాలు ఇప్పటికే బాగా వ్యాపించిపోయాయి. మోడీ దాహం వ్యక్తగత అధికారం కోసం కావచ్చు. పరివార్ నేతల దాహంలో వ్యక్తిగత దాహాలతోపాటు, అధికారాన్ని సాధనంగా మార్చుకుని హిందూరాజ్య లక్షాలను ముందుకు తీసుకుపోవచ్చుననే రెండవ కోణం కూడా ఉండవచ్చు. మొత్తం మీద అన్నీ కలగలిసి, పౌరుల స్వేచ్ఛాయుత ఓటు హక్కును అందుకు పొడిగింపుగా ఈ దేశ ప్రజాస్వామిక వ్యవస్థను భంగపరచే దిశలో సాగుతున్నాయి. సంఘ్ పరివార్ 1925 నాటి లక్షాలు, నిర్వచనాలు అప్పటి నుంచి 100 సంవత్సరాలు గడిచి 2026 వచ్చే సరికి ఇటువంటి రూపం తీసుకుంటున్నాయా అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతున్నది. అందువల్లనే పరివార్ నాయకత్వం మోడీ ఇన్నిన్ని చేస్తున్నా నియంత్రించటం లేదా? వాస్తవానికి ఆర్‌ఎస్‌ఎస్ ఒరిజినల్ లక్షాలు రాజకీయాధికారం కాదు. సామాజిక నియంత్రణ ఆధిపత్యం. మోడీకి ఇంచుమించు మొదటినుంచి అటువంటి దాహం ఉందనే అభిప్రాయం కలుగుతుంది. ఆర్‌ఎస్‌ఎస్ సాధారణ కార్యకర్తగా ఉన్నప్పటి నుంచే ఆ లక్షణాల అంకురాలు కనిపిస్తాయి. ఆ ధోరణిలో గుజరాత్ ముఖ్యమంత్రిత్వం, కొన్నేళ్ల పాటు ప్రధాన మంత్రిత్వం గడిచాయి. కొంతకాలం పాటు ఆయన షరా మామూలు రాజకీయ ఎత్తు గడలనే అనుసరించారు. మంచిగాని, చెడుగాని అవి అన్నీ ఇంచుమించు ఇతర పార్టీలు పాటించినవే, పాటిస్తున్నవే. ఆ పద్ధతులపై మనకు ఫిర్యాదులు ఉన్నా అందుకు ఆయనను గాని, తనకు మద్దతు నిచ్చిన సంఘ్ పరివార్‌ను గాని ప్రత్యేకంగా వేలెత్తి చూపవలసింది లేదు. వారిద్దరూ ఇతరులకు భిన్నమైన రీతిలో మతతత్వ వాదనలను ఎన్నికల ప్రక్రియలోకి, రాజకీయ రంగంలోకి తీసుకువచ్చిన మాట నిజం. ఆ మేరకు ప్రజాస్వామిక వ్యవస్థ కలుషితం కావటం కూడా నిజం. అది తక్కువ హాని కరమైనది కాదు. కాని, కనీసం అందువల్ల అసలు ప్రజాస్వామ్య వ్యవస్థే కుప్పగూలదు. ఆ ప్రమాదాన్ని మోడీ 'సర్' ప్రక్రియ ద్వారా సృష్టించబూనారు. అది దేశ ప్రజాస్వామ్య వటవృక్షపు కూకటివేళ్లనే పెకిలించజాడటం వంటిది. ఓటర్ల జాబితాలో తాము కోరుకున్న వారిని కొనసాగించి, కొత్తగా చేర్చి, వద్దనుకున్న వారిని కోట్ల సంఖ్యలో, అక్షరాలా కోట్ల సంఖ్యలో తొలగించడమంటే ఏమిటి? ఈ మొత్తం ప్రక్రియను అడుగడుగునా గమనించి చూడండి. ఈ ప్రక్రియ ఇంకా మధ్యలోనే ఉంది. ఇంతవరకు జరిగిన దానిలోని అక్రమాలు నెమ్మదిగా బయటకు వస్తున్నాయి గాని ఇంకా పూర్తిగా రాలేదు. వచ్చినవే ఇంతటి భయాన్ని కలిగిస్తున్నాయి. అన్నీ బయటపడితే? ప్రక్రియ ఇంకా మధ్యలోనే ఉందనుకుంటున్నాము గనుక ఇది ఇట్లానే మునుముందు కూడా సాగితే? అంతా ముగిసే సరికి భారత దేశ ప్రజాస్వామ్యపు రూప ఏ విధంగా ఉంటుంది? ఈ క్రమంలో నమ్మశక్యం కానివి అనేకం జరుగుతున్నాయి. ఎన్నికల కమిషనర్ల మధ్య, కమిషన్‌కు హైకోర్టులూ సుప్రీంకోర్టు మధ్య, కాక్రోచ్ పార్టీతోపాటు ప్రతిపక్షాలకూ ఎన్నికల సంఘానికి మధ్య, ప్రభుత్వానికి మధ్య, కోర్టులకు మధ్య, బిజెపి వారు స్వయంగా ఫాం 7 ద్వారా వేలాది ఓట్లు రద్దు చేయించబూనటం. దీనంతటిలో ఢిల్లీ పోలీసుల పాత్ర, క్రూరమైన అణచివేతలు, యువతులపై అసహ్యకరమైన దుర్భాషలు, అత్యాచారాలు. సెంట్రల్ ఢిల్లీనంతా పోలీస్ క్యాంప్‌గా మార్చివేయటం. ఇంత జరుగుతున్నా నోరువిప్పని ప్రధాని మంత్రి, హోం మంత్రి మహాశయు లు. యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి చెందుతున్న వైనం. ఎన్నడూ ఇల్లు వదలని సీనియర్ రిటైర్డ్ జడ్జీలు, అధికారుల నుంచి మొదలుకొని పెద్ద సంఖ్యలో యువతుల వరకు రాత్రింబవళ్లు వీధులలో ఆందోళన లు జరుపుతున్న దృశ్యాలు. బిజెపి, సంఘ్ పరివార్‌లు కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని ఏమి చేయదలచు కున్నాయి? హిందూ రాజ్యస్థాపన అన్నది, అధికార కాంక్షలన్నవి, హిందూ సంస్కృతి నిర్వచనాలన్న వారిని ఎక్కడకు తీసుకు వెళుతున్నాయి? అధికారం కోసం ఇన్నిన్ని చేయాలా? సవ్యమైన ప్రజాస్వామిక మార్గంలో అధికారానికి రాలేరా? అట్లా రాగల దశ గతించి పోతున్నదని అర్థమై ఇంతింత భయపడుతున్నారా? అధికారం కోసం ఇంత తెగిస్తున్నవారు రాగల రోజులలో ఇంకేమి చేయగలరో అనిపిస్తున్నది. మీరు 1925 లో చెప్పినట్లు హిందూ సంస్కృతిని ప్రచారం చేసుకోండి. కాని ఈ 2026లో వలె నియంతలుగా మారి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయకండి.

# రాజ్యాంగం మారాలి!




సర్ వెరిఫికేషన్ పట్ల, కొత్త ఓటర్ల నమోదు పట్ల ఏకపక్ష నిర్ణయాల తో 13కోట్ల ఓట్లను తొలగించి ఎన్నికల్లో ఎన్‌డిఎకి ప్రయోజనం చేకూర్చటమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, కాక్రోస్ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. సిఇసి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆయన ఏకపక్ష నిర్ణయాలపై దాఖలైన పిటిషన్లపైన సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. సిఇసి నిర్ణయాలు పార్లమెంటరీ ఎన్నికల బూటకాన్ని మరొక సారి వెల్లడించింది. దేశంలోని ఎన్నికల వ్యవస్థ ఎంతో ప్రజాస్వామ్యం, పవిత్రమైనదిగా ప్రచారం చేస్తున్న పాలక పార్టీలు, ఆ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంగా మోడీ, సిఇసి చేయడంద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్య డొల్లతనం బయటపడింది. సిఇసి రాజీనామా ఉద్యమ నేపథ్యంలో దేశంలో పార్లమెంటరీ 'ప్రజాస్వామ్యం' అమలు జరుగుతున్న తీరు ఏమిటన్నది ప్రశ్నించుకోవాలి. అధికార మార్పిడి జరిగిన తర్వాత మొదటి సాధారణ ఎన్నికల దగ్గరనుండి నేటివరకు పాలక పార్టీలు, ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి డబ్బులు, రౌడీయిజం, రిగ్గింగ్, కులం, మతం, ప్రాంతం అన్నిటినీ ఉపయోగించాయి. సెక్యులరిజం జపిస్తూనే నైపుణ్యంగా వీటిని కాంగ్రెస్ ఉపయోగించుకుంది. యుపిఎ ప్రభుత్వ వైఫల్యం నేపథ్యంలో హిందూ మతం, హిందువుల పేరుతో మతోన్మాదాన్ని బిజెపి రెచ్చగొడుతూ అధికారం లోకి వచ్చింది. నేడు ప్రజల మధ్య మత విద్వేశాలను ప్రేరేపిస్తున్నది. డబ్బులు, రిగ్గింగ్, కులం, మతం ఉపయోగించకుండా ఎన్నికల్లో గెలవలేని పరిస్థితిని పాలక పార్టీలకు ఏర్పడింది. ఒక వైపున మత విద్వేసాలు రెచ్చగొడుతూ, మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం ఎన్నికలను తన ఇష్టానుసారంగా జరిపించుకోవడానికి ఎన్నికల కమిషన్ సభ్యులను ఎన్నుకునే విధానాన్ని తన గుప్పెట్లో పెట్టుకుంది. ఆ విధంగా ఏర్పడిందే నేటి ప్రధాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నిక. అలా ఎన్నికైన ప్రధాన ఎన్నికల కమిషనర్ మోడీ ప్రభుత్వ ప్రయోజనాలకు అనుకూలమైన నిర్ణయాలే చేస్తాడు, చేశాడు. 'సర్' అమలు తీరు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, ఓట్ల తొలగింపు ఏకపక్ష నిర్ణయాలు అందులో భాగంగా జరిగిందే. ఆయన మాతో సంప్రదించకుండా, మా అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని మిగతా ఇద్దరు సభ్యులు చెప్పింది బయటకు రావడం ప్రస్తుత ఆందోళనకు కారణమైంది. సిఇసి రాజీనామా డిమాండ్‌లో ప్రయోజనం పాక్షికంగా ఉన్నా, ఆమేరకు దానికి మద్దతు ఇవ్వాలి. ఎన్నికల్లో విచ్చలవిడి డబ్బు వినియోగం, మద్యం, అధికారులను ప్రభావితం చేయడం నిరంతర ప్రక్రియగా ఉంది. సామాన్యుడికి ఎన్నికల్లో పోటీ చేయడమనే ఆలోచనే రావడం లేదు. ప్రస్తుత ఎన్నికల విధానం సంపన్న వర్గాలకే పరిమితంగా ఉంది. అలాంటప్పుడు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరడమే సరిపోదు. ఎందుకంటే, భారత రాజ్యాంగంలో ఎన్నికల వ్యవస్థ ఒక భాగం. దానికి రాజ్యాంగం, దాని ప్రతినిధి అయిన ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. అందువల్ల రాజ్యాం గం సమూలంగా మార్పు చెందకుండా ఎన్నికల వ్యవస్థ ప్రజాస్వామికంగా ఉండదు. రాజ్యాంగ మార్పును సిజెపి కోరుకోకపోగా సమర్ధస్తున్నది. సిఇసి పరిణామాల నేపథ్యంలో ఎన్నికల వ్యవస్థ బూటకత్వాన్ని బట్టబయలు చేయాలి. కాంగ్రెస్, ఇతర పాలక పార్టీలు ఆ పని చేయవు. కాక్రోచ్ జనతా పార్టీ నాయకుడు అభిజిత్ దీప్కే, విద్యార్థి నాయకురాలు నేహాబోరాలు కూడా సిఇసి రాజీనామాకే ఎందుకు పరిమితమవుతున్నారు. దేశ మౌలిక సమస్యల గురించి ఆందోళనకు పిలుపు ఎందుకు ఇవ్వడం లేదు. దేశ మౌలిక సమస్యలు పరిష్కారం కాకుండా, ఎన్నికల విధానంలో మౌలిక మార్పులురావు. దేశంలో నిరుద్యోగం, అవినీతి, పేదరికంతో యువత, విద్యార్థులు, గ్రామీణ పేదలు సతమతమవుతున్నారు. యువత ఈ సమస్యల వైపు కదిలినప్పుడే ఉద్యమానికి సరైన పునాది ఏర్పడుతుంది. కాక్రోచ్ జనతా పార్టీకి ఈ అవగాహన ఉన్నట్లులేదు. తమ డిమాండ్ నెరవేరితే దాని కార్యాచరణ ఆగిపోతున్నది. ఇది ఉద్యమ విధానం కాదు. ఉద్యమానికి పునాదిగా విద్యార్థి, యువజన, గ్రామీణ పేదలు, కార్మిక వర్గం ఉండాలి. ఈ అవగాహన కాక్రోచ్‌కు లేదు. దేశంలో నెలకొన్న ఆర్థిక, రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రధాన ఎన్నికల అధికారి రాజీనామాను డిమాండ్ చేస్తూనే, ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థ కోసం, ఉద్యోగ, ఉపాధి కోసం, పేదరికం తొలగింపు కోసం యువత, విద్యార్థులు గ్రామీణ, పట్టణ పేదలతో కలిసి రాజ్యాంగం సమూల మార్పు కోసం ఉద్యమించాలి.

## శని దోషాల నివారణకు ప్రత్యేకమైన మహాలయ అమావాస్య- వేంకటేశ్వర స్వామిని ఇలా పూజిస్తే శుభ ఫలితాలు!





అక్టోబర్ 10 శనివారం అమావాస్య తిథితో కూడి ఉన్నందున ఈ అమావాస్యను శని అమావాస్య అంటారు. అంతేకాకుండా మహాలయ పక్షం చివరలో వచ్చే మహాలయ అమావాస్య శనివారం రావడం మరింత విశేషమని పండితులు అంటున్నారు. సాధారణంగా శనివారం అమావాస్య రోజు శని భగవానుని జన్మదినం అయినందున ఈ అమావాస్యను శని అమావాస్య అంటారు. ఇంతటి ప్రత్యేకమైన రోజున ఇటు శని భగవానుని పూజించడంతో పాటు, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆరాధనకు కూడా శ్రేష్టమని హిందూ ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ విషయం గురించి మరిన్ని విషయాలు విపులంగా తెలుసుకుందాం.శని అమావాస్య వేంకటేశ్వర స్వామికి ఎందుకు ప్రత్యేకం?శ్రీ వేంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం, మకర రాశి. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మకర రాశికి అధిపతి శని భగవానుడు. అలాగే శనివారం ఇటు ఏడుకొండలవానికి, అటు శని భగవానునికి కూడా ప్రీతికరమైనదే! అందునా మహాలయ అమావాస్య! ఇంతటి అరుదైన రోజున శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం కోసం పాటించే ఆధ్యాత్మిక పరిహారం వలన ఏలినాటి శని, అర్ధాష్టమ శని, అష్టమ శని వంటి దోషాలు తొలగుతాయని పండితులు చెబుతున్నారు. ఈ పరిహారాలు ఏమిటి? ఎవరు పాటించాలి? అనే విషయాలు తెలుసుకుందాం.

ఎవరు పాటించాలి?
ఏలినాటి శని దోషం, అష్టమ శని, కుజ దోషం, పితృ దోషం, ఆర్థిక సమస్యలు ఉన్నవారు, కోర్టు కేసులు, శత్రు సమస్యలు, వ్యాపార నష్టాలు, కుటుంబ కలహాలు ఎదుర్కొంటున్న వారు శని అమావాస్య రోజు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం ద్వారా దోష నివృత్తి పొందవచ్చు.

### ఈ పరిహారం ఎప్పుడు చేయాలి?
అక్టోబర్ 10, శనివారం, అమావాస్య కలిసి వచ్చినందున ఈ రోజు అత్యంత శక్తివంతమైనది. ఈ రోజు బ్రహ్మముహూర్తం అనగా ఉదయం 4 గంటల నుంచి 6 గంటల మధ్య ఈ పరిహారం చేయడం శ్రేష్టం. అలాగే సాయంత్రం సూర్యాస్తమయం తరువాత రాత్రి 9 నుంచి 12 మధ్యలో చేయడం కూడా శుభకరమని పండితులు చెబుతున్నారు.

### ఈ నియమ నిబంధనలు తప్పనిసరి
శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం కోసం పరిహారం ఆచరించే వారు ఈ రోజు పూజకు ముందు ఉపవాసం ఉండాలి. ఇల్లంతా గోమయంతో శుభ్రం చేసుకోవాలి. తలారా స్నానం చేసి పూజకు ఉపక్రమించాలి. సత్యం పలకడం, ప్రియమైన మాటలు మాట్లాడడం, కోపాన్ని విడిచి ప్రశాంతంగా ఉండడం వంటి శుద్ధాచారంతో ఉండాలి. పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని వేంకటేశ్వర స్వామిని గంధ పుష్పాలతో అలంకరించాలి. తులసి దళాలతో పూజించాలి. ఆవు నెయ్యి దీపం తప్పనిసరి.

### సంపూర్ణ పూజా విధానం
ముందుగా అవాహన మంత్రంతో వేంకటేశ్వర స్వామిని ఆహ్వానించాలి. గురువు నుంచి ఉపదేశం పొందిన శ్రీనివాసుని బీజాక్షర మంత్రం 108 సార్లు జపించాలి. ధన సమృద్ధి కోసం బీజాక్షరాలు పఠించాలి. శ్రీ వేంకటేశ్వర స్వామి అష్టోత్తర శతనామావళి పఠించాలి. కొబ్బరికాయ కొట్టి, ఆవుపాలతో తయారు చేసిన పాయసాన్ని నివేదించాలి. చివరగా కర్పూర నీరాజనం ఇచ్చి, క్షమాపణ ప్రార్థనతో పూజ ముగించాలి.

### పూజాఫలం
శనివారం, అమావాస్య రోజు ఈ విధంగా శ్రీ వేంకటేశ్వర స్వామిని పూజిస్తే, శని దోష నివారణ అవుతుంది. పితృదోషం నుంచి విమోచనం, పితృ శాంతి కలుగుతుంది. శత్రు నిర్మూలనం అవుతుంది. ధన సమృద్ధి, వ్యాపారాభివృద్ధి, కుటుంబ శాంతి, అనారోగ్య నివారణ, ఆధ్యాత్మిక శక్తి వృద్ధి వంటి శుభ ఫలితాలు లభిస్తాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం వలన ధన యోగం, రాజ యోగం సిద్ధిస్తుంది. గురు ముఖతా మంత్రాన్ని ఉపదేశం పొందని వారు "ఓం నమో వేంకటేశాయ" మంత్రాన్ని 1008 సార్లు జపిస్తే సరిపోతుంది. రానున్న శని అమావాస్య రోజు మనం కూడా శ్రీ వేంకటేశ్వర స్వామి పూజిద్దాం. సకల గ్రహ దోషాల నుంచి విముక్తి పొంది శుభాలు పొందుదాం.

## పితృ పక్షానికి ముగింపు పలికే మహాలయ అమావాస్య- ఆ రోజు తప్పక చేయాల్సిన పనులు ఇవే!

అమావాస్య అంటే మంచి రోజు కాదని, ఈ రోజు ఏ పని చేయరాదని అని అనుకుంటారు. కానీ సనాతన హిందూ సంప్రదాయం ప్రకారం అమావాస్య కూడా పర్వదినమే! అయితే అమావాస్య పితృ దేవతలకు ప్రీతికరమైనది. అందుకే ఈ రోజు ఇతర దేవీ దేవతల ఆరాధన కాకుండా పితృ దేవతలను మాత్రమే ఆరాధించాలని శాస్త్రం చెబుతోంది. ఈ రోజు పితృ దేవతల ప్రీత్యర్థం జల, తిల తర్పణాలు, శ్రాద్ధ కర్మలు, పిండ ప్రదానాలు చేయడం వలన పితృ దేవతలు సంతృప్తి చెంది ఆశీర్వదిస్తారని శాస్త్ర వచనం. అందునా ఏడాదిలో వచ్చే ఇతర అమావాస్యల కన్నా, భాద్రపద మాసంలో వచ్చే మహాలయ పక్షాల చివరి రోజు అయిన మహాలయ అమావాస్య పితృ దేవతలకు మరింత ప్రీతికరమైనది. ఇక మహాలయ అమావాస్య విశిష్టత గురించి, ఆ రోజు ఆచరించాల్సిన విధివిధానాల గురించి మరిన్ని విపులంగా తెలుసుకుందాం.

### మహాలయ అమావాస్య ఎప్పుడు?
తెలుగు పంచాంగం ప్రకారం భాద్రపద బహుళ అమావాస్యను మహాలయ అమావాస్య అంటారు. ఈ ఏడాది అక్టోబర్ 10, శనివారం భాద్రపద బహుళ అమావాస్య. ఈ రోజునే మహాలయ అమావాస్య పర్వదినాన్ని జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా అసలు మహాలయ అమావాస్య అంటే ఏమిటో చూద్దాం.

### మహాలయం అంటే?
'మహం ఆలం యాత్ ఇతి మహాలయం అని మహాలయానికి నిర్వచనం చెబుతుంది శాస్త్రం. ఈ మహాలయ పక్షంలో తమ పుత్రులు చేసిన తర్పణాదుల ద్వారా గతించిన పితరులు చాలినంత తృప్తిని పొందుతారు. దీన్ని మహాలయ పక్షం అంటారు. ఈ పక్షం రోజుల్లో చివరన వచ్చే మహాలయ అమావాస్య మహా పితృపర్వంగా పేర్కొంటారు. మహాలయ అమావాస్య విశిష్టత గురించి తెలుసుకుందాం. 'అమావాసా దినే ప్రాప్తే గృహద్వారం





సమాశ్రితాః వాయుభూతాః ప్రవాంఛతి శ్రాద్ధం వై పితృగణాన్నృణామ్'॥ అని గరుడ పురాణం చెబుతోంది. అమావాస్య తిథి రాగానే పితృ దేవతలు వాయు రూపంలో తమ సంతతి ఇళ్లకు వచ్చి, సూర్యాస్తమయం వరకు ఉండి, తమ వారు నిర్వహించే శ్రాద్ధ కర్మలు, అన్నదానాలు చూసి సంతృప్తి చెంది ఆశీర్వదించి వెళ్తారని గరుడ పురాణంలో వివరించి ఉంది. ఏడాదిలో వచ్చే ఇతర అమావాస్య రోజుల్లో కుదరకపోయినా మహాలయ అమావాస్య రోజు శాస్త్రోక్తంగా పితృదేవతలందరికి శ్రాద్ధం తప్పకుండా నిర్వహించాలని శాస్త్రం చెబుతోంది. అయితే ఈ శ్రాద్ధ కర్మలు ఎలా నిర్వహించాలో చూద్దాం.

### మహాలయ అమావాస్య శాస్త్ర విధానం
మహాలయ అమావాస్య రోజు పితృ దేవతల ప్రీతికోసం అన్నం, జలం, క్షీరం, కందమూలాలు, ఫలాలు సమర్పించాలని శాస్త్రం చెబుతోంది. అలాగే మినుములు, శాకం కూడా శ్రాద్ధ కర్మల్లో తప్పనిసరి. ఈ విధంగా చేయడం వీలు కానివారు కనీసంలో కనీసం తిల తర్పణాలు చేయవచ్చు. ఇదికూడా వీలుకానివారు వాపీ కూప తటాకాల్లో అంటే నదీతీరాల్లో, సముద్ర తీరాల్లో పవిత్ర స్నానం ఆచరించి పితృస్తుతి చేసి జలతర్పణమైన ఇవ్వచ్చు. విధివిధాన పరంగా శ్రాద్ధం, తర్పణం చేయలేనివారు పితృప్రీతిగా దానం ఇవ్వచ్చు లేదా వస్త్రదానం, అన్నదానం అయినా చేయవచ్చు. ఇవేవి చేయలేని వారు ఒక స్వయంపాకం అయినా ఇవ్వచ్చు.

### స్వయంపాకంలో ఏమి ఇవ్వాలి?
బ్రాహ్మణులకు ఇచ్చే స్వయంపాకంలో నిత్య భోజనానికి వినియోగించే సరుకులు అంటే ఉప్పు, పప్పు, ఆకుకూరలు, కూరగాయల్లో కందమూలాలు ఇవ్వవచ్చు. ఇవన్నీ సమకూర్చుకుని యధావిధిగా చేయలేని వారు బ్రాహ్మణునికి దక్షిణ తాంబూలాలు ఇచ్చి నమస్కరించుకోవచ్చు. ఈ విధంగా చేయలేని వారు అన్నార్తులకు అన్నదానం చేసినా పితృ దేవతలు సంతృప్తి చెందుతారు. అలాగే అమావాస్య రోజు చేసే ఏ చిన్న దానమైనా సరే, పితరుల తృప్తికి కారణభూతమై వారి ఆశీర్వచనాన్ని అందిస్తుంది.

### శ్రాద్ధకర్మలు చేయలేకపోతే?
ఒకవేళ అనారోగ్యంతో ఉన్నవారు శ్రాద్ధకర్మలు నిర్వహించ లేకపోతే తమ ప్రతినిధిగా కుటుంబ సభ్యుల చేత లేదా సమీప బంధువుల చేత ఈ మహాలయ విధిని జరిపించవచ్చు. ఒకవేళ సూతకంలో ఉన్నవారు లేదా విదేశాల్లో ఉన్నవారు పితృ దేవతలను తలచుకుని నమస్కరించుకుని, సూతక నివృత్తి అయినా తర్వాత ఈ సంకల్పాన్ని నివృత్తి చేసుకోవచ్చు. తద్వారా పితృదేవతల అనుగ్రహాన్ని పొందవచ్చు. పితృ దేవతల అనుగ్రహం ఉంటే మంచి పుత్రులు, గోవులు, సంపదలు, అన్న సమృద్ధి కలుగుతుంది.

### పితృదేవతల పట్ల కర్తవ్యాన్ని విస్మరించవద్దు
మన సనాతన భారతీయ సంప్రదాయాలను, సంస్కృతి, ఔన్నత్యాలను భావితరాలకు తెలియజేసేందుకు మనం తప్పకుండా శ్రాద్ధకర్మలు నిర్వహించాలి. మన పితృదేవతలకు అమావాస్య రోజున శ్రాద్ధకర్మలు నిర్వహించి కృతజ్ఞత తెలపడం వెనుక వారితో మనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడంపైనే అంతరార్థం దాగి ఉంది.

## దసరా సెలవుల్లో "వెకేషన్" ప్లాన్ చేస్తున్నారా - ఇవి తెలుసుకుంటే ట్రిప్ సూపర్ సక్సెస్!



: దసరా హాలీడేస్ వచ్చేశాయ్. ఇక పిల్లలకు సెలవులు వచ్చాయంటే టూర్లు ప్లాన్ చేస్తుంటారు చాలా మంది పేరెంట్. ఈ సెలవు రోజుల్లో వారితో కలిసి హాయిగా ఎంజాయ్? చేస్తుంటారు. మరి మీరు కూడా వెకేషన్? ప్లాన్? చేస్తున్నారా? అయితే ఈ స్టోరీ మీకోసమే. ఎందుకంటే తెలిసో, తెలియకో చేసే కొన్ని పొరపాట్ల వల్ల వెకేషన్ని పూర్తిగా ఆస్వాదించలేరని చెబుతున్నారు నిపుణులు. అందుకే టూర్లకు వెళ్లాలని ప్లాన్? చేసుకునేముందు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని వివరిస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.త్యాగం వద్దు!: వెకేషన్ అనగానే చాలా మంది పిల్లల ఇష్టాయిష్టాలు, అభిరుచులకే ప్రాధాన్యం ఇస్తుంటారు. వాళ్లకు నచ్చిన ప్రదేశానికి వెళ్లేందుకే ఓకే చెప్తుంటారు. కానీ ఫ్యామిలీతో కలిసి వెళ్తున్నప్పుడు ఇలాంటివి పక్కన పెట్టడమే మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఎప్పుడో ఒకసారి వెళ్లే టూర్? కోసం ఒక్కరికే నచ్చినది కాకుండా, అందరికీ నచ్చిన ప్రదేశాన్ని సెలెక్ట్? చేసుకుంటేనే టూర్ని పూర్తిగా ఎంజాయ్? చేయగలమని అంటున్నారు. పిల్లలకు నచ్చిన ప్లేస్?ను సెలెక్ట్? చేస్తే వాళ్లు మాత్రమే ఆనందంగా ఉంటారని, అదే నలుగురికి నచ్చినది అయితే అందరూ సంతోషంగా గడపొచ్చని వివరిస్తున్నారు. సీజన్ను బట్టి కూడా వెళ్లాలనుకునే ప్రాంతాన్ని ఎంచుకోవడమూ ముఖ్యమే అని చెబుతున్నారు.టూర్.. ఎన్ని రోజులు: దసరా సెలవులు అంటే సాధారణంగా పది రోజుల పైనే ఉంటాయి. అయితే మళ్లీ ఎప్పటికీ వస్తామో అన్న ఆలోచనతో చాలా మంది సెలవులు ఉన్నన్ని రోజులు వెకేషన్ప్లాన్ చేస్తుంటారు. కానీ ఇది సరైంది కాదంటున్నారు నిపుణులు. రెండు, మూడు రోజులు సెలవులు వస్తే టూర్ల విషయంలో పెద్ద ఇబ్బంది ఉండకపోవచ్చని.. అదే ఎక్కువ రోజులు అయితే పిల్లలకు హోం వర్క్?, ప్రాజెక్ట్ వర్క్ సహా ఇతర పనులు ఉంటాయని, సెలవులన్నీ వెకేషన్లోనే గడిచిపోతే ఉపయోగం ఉండదంటున్నా రు. అందుకే సెలవులను అటు వినోదానికి, ఇటు విజ్ఞానానికి కేటాయించేలా ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.ఆ లగేజీ తగ్గించండి!: పిల్లలతో కలిసి టూర్? అనగానే చాలా మంది తల్లిదండ్రులు తమ వెంట తీసుకెళ్లే స్నాక్స్పైనే దృష్టి పెడుతుంటారు. బయట ఫుడ్? అంత మంచిది కాదని భావించి, ఇంటి వద్ద నుంచే రకరకాల తినుబండరాలను ప్రిపేర్? చేసుకుని తీసుకెళ్తుంటారు. దీంతో అసలు లగేజీ కంటే స్నాక్స్? బరువే ఎక్కువుంటుంది. అయితే ఇది సరికాదంటున్నా రు నిపుణులు. ఎందుకంటే ఒక చోటికి వెళ్లినప్పుడు ఇలాంటి చిరుతిండ్లు, ఆయిల్? ఫుడ్స్? ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి అన్నీ కాకుండా కొన్ని ఆరోగ్యకరమైన వంటకాలను మాత్రమే ప్యాక్ చేసుకుంటే మితంగా తినచ్చని సూచిస్తున్నారు. అలాగే వెళ్లిన చోట కూడా అన్ని రకాల రుచుల్ని ఆస్వాదించాలనే ఆతృత కాకుండా.. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తినాలంటున్నారు నిపుణులు. కలిసి వెళ్లినా.. ఏకాంతంగా!: కుటుంబం, పిల్లలతో కలిసి టూర్కి వెళ్లినప్పుడు అందరూ ఒకే హోటల్ రూమ్ బుక్ చేసుకోవడం కామన్?. దీనివల్ల బడ్జెట్ కలిసి రావడంతో పాటు.. పిల్లలూ సురక్షితంగా ఉంటారనేది కాదలేని సత్యం. అయితే ఈ విషయంలో నిర్ణయం మారాలంటున్నారు నిపుణులు. అందరితో కలిసి వెళ్లినా కపుల్స్? కూడా తమకంటూ కాస్త ఏకాంత సమయం కేటాయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇందుకోసం బుక్ చేసుకునే హోటల్లో కనెక్టింగ్ రూమ్స్ సదుపాయం ఉందో, లేదో తెలుసుకోమని సలహా ఇస్తున్నారు. ఈ రూమ్స్? వల్ల భార్యాభర్తలు ఏకాంతంగా గడపడంతో పాటు పిల్లలపై ఓ కన్నేసి ఉంచొచ్చని చెబుతున్నారు.ట్రావెల్ ఇన్సూరెన్స్: వెకేషన్కి ఎక్కడికి వెళ్లాలో నిర్ణయించుకున్న తర్వాత అందుకు అవసరమయ్యే ట్రైన్?/ఫ్లైట్ టికెట్స్, హోటల్ రూమ్స్.. మొదలైనవన్నీ ముందుగానే బుక్? చేసుకుంటుంటారు. అయితే కొన్నికొన్ని సార్లు ట్రిప్? క్యాన్సిల్? లేదా వాయిదా పడొచ్చు. ఇలాంటి సమయంలో నష్టపోకుండా టికెట్స్ బుక్ చేసేటప్పుడే.. సొమ్ము వాపసు ఇచ్చే ఆప్షన్స్ ఎంచుకోవడం మంచిదంటు న్నారు. ఇందుకోసం టిక్కెట్ కొనేటప్పుడే అదనంగా కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. అలాగే ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. వెళ్లిన చోట వస్తువులు ఏమైనా పోగొట్టుకున్నా, అనుకోని ప్రమాదం జరిగినా, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తినా.. ఈ పాలసీ ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఇలాంటి బీమా ఉంటే.. వెకేషన్ని సంతృప్తిగా ఆస్వాదించవచ్చని చెబుతున్నారు నిపుణులు.కాబట్టి అన్నీ కాకుండా కొన్ని ఆరోగ్యకరమైన వంటకాలను మాత్రమే ప్యాక్ చేసుకుంటే మితంగా తినచ్చని సూచిస్తున్నారు. అలాగే వెళ్లిన చోట కూడా అన్ని రకాల రుచుల్ని ఆస్వాదించాలనే ఆతృత కాకుండా.. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తినాలంటున్నారు నిపుణులు.
కలిసి వెళ్లినా.. ఏకాంతంగా!: కుటుంబం, పిల్లలతో కలిసి టూర్కి వెళ్లినప్పుడు అందరూ ఒకే హోటల్ రూమ్ బుక్ చేసుకోవడం కామన్?. దీనివల్ల బడ్జెట్ కలిసి రావడంతో పాటు.. పిల్లలూ సురక్షితంగా ఉంటారనేది కాదలేని సత్యం. అయితే ఈ విషయంలో నిర్ణయం మారాలంటున్నారు నిపుణులు. అందరితో కలిసి వెళ్లినా కపుల్స్? కూడా తమకంటూ కాస్త ఏకాంత సమయం కేటాయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇందుకోసం బుక్ చేసుకునే హోటల్లో కనెక్టింగ్ రూమ్స్ సదుపాయం ఉందో, లేదో తెలుసుకోమని సలహా ఇస్తున్నారు. ఈ రూమ్స్? వల్ల భార్యాభర్తలు ఏకాంతంగా గడపడంతో పాటు పిల్లలపై ఓ కన్నేసి ఉంచొచ్చని చెబుతున్నారు.ట్రావెల్ ఇన్సూరెన్స్: వెకేషన్కి ఎక్కడికి వెళ్లాలో నిర్ణయించుకున్న తర్వాత అందుకు అవసరమయ్యే ట్రైన్?/ఫ్లైట్ టికెట్స్, హోటల్ రూమ్స్.. మొదలైనవన్నీ ముందుగానే బుక్? చేసుకుంటుంటారు. అయితే కొన్నికొన్ని సార్లు ట్రిప్? క్యాన్సిల్? లేదా వాయిదా

## 'ఉదయాన్నే వేడి నీళ్లు' - అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటున్న వైద్యులు!



ఉదయాన్నే వేడినీళ్లు తాగితే చాలు! ఇక అంతా ఆరోగ్యమే అనే అపోహ చాలా మందిలో ఉంది. నిజానికి వేడి నీళ్లతో ఆరోగ్యం కాన్సెప్ట్ సరైందేనా? ఎన్ని నీళ్లు తాగాలి? ఎప్పుడు తాగాలి అనే విషయాలు చూద్దాం
వేడి నీళ్లు తాగడం చాలా మందికి రోజువారీ నియమంగా మారిపోయింది. ఆ అలవాటు ఆరోగ్యానికి మంచిదే, కానీ, కొందరు అవగాహన లేక తాగుతున్నారు. దీని వల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారుఎక్కువ వేడి ఉన్న నీరు, రోజంతా తాగితే ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్న అపోహ పెరిగింది. కొవిడ్ తర్వాత ఈ అలవాటు ఎక్కువైంది. అందులో నుంచి బయటికి రావాలి. నీరు నోట్లో పోసుకోగానే నాలుక, లేదా పెదవులు కాలినట్లు, లేదా, మండినట్లు అనిపిస్తే అది తాగడానికి అనువైన ఉష్ణోగ్రత కాదని గ్రహించాలి.రోజంతా వేడినీరే తాగాల్సిన పనిలేదు. ఉదయం, రాత్రి భోజనం తర్వాత గోరు వెచ్చటి నీళ్లు తాగితే సరిపోతుంది. వేసవిలో అతిగా వేడినీరు తాగితే శరీరంలో ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా 50 నుంచి 60 డిగ్రీల కంటే ఎక్కువ వేడి ఉన్న నీటిని తాగకూడదు. గటగటా తాగేయడం కాకకుండా సిప్ చేస్తూ లేదా నెమ్మదిగా గుటకలు వేస్తూ తాగాలి.
నిరంతరం అతి వేడి నీరు తాగడం వల్ల గొంతు నుంచి కడుపులోకి వెళ్లే ఆహార వాహిక కణజాలం దెబ్బతింటుంది. దీంతో దీర్ఘకాలంలో గొంతు సంబంధింత సమస్యలు తలెత్తుతాయి. కడుపులో అల్సర్లు, గ్యాస్ సమస్యలు ఎక్కువ కావచ్చు. ద్రవాలను వడపోతే క్రమంలో మూత్రపిండాలపై అదనపు భారం పడుతుంది. అధిక వేడితో తాగితే నోటిలో సున్నితమైన పొరలు, నాలుక, చిగుళ్లు కాలే ప్రమాదం ఉంది. కణాలు దెబ్బతిని ఒక్కోసారి క్యాన్సర్?గా మారే అవకాశం ఉంది.
తాగే నీరు మరీ వేడిగా ఉండకూడదు. అలాగే అతిగా కూడా తాగకూడదు. సరైన ఉష్ణోగ్రతలో తీసుకున్నపుడే వేడి నీటి వల్ల పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది.గోరు వెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. తిన్న ఆహారం వేగంగా అరిగేందుకు, మలబద్ధకం సమస్య తగ్గడానికి సహాయ పడుతుంది.
శరీర ఉష్ణోగ్రత స్వల్పంగా పెరిగి చెమట పడుతుంది. దీంతో వ్యర్థాలు బయటికి వెళ్తాయి. జలుబు, గొంతునొప్పి, వైరల్ ఇన్?ఫెక్షన్లు ఉన్నపుడు వేడి నీరు తాగితే గొంతులో శ్లేష్మం కరిగి ఉపశమనం కలుగుతుంది.
గోరు వెచ్చటి నీరు రక్త నాళాలను విస్తరించేలా చేసి రక్త ప్రసరణను సులభంగా జరిగేలా చేస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల మెటబాలిజం వేగవంతమై కొవ్వు కరుగుతుంది.

# మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు



**మాడుగులపల్లి, :** హాలియాలో నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకల్లో మాడుగు లపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నోముల భగత్‌ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఖాసిం, బీఆర్ఎస్ ఇన్‌చార్జి పగిళ్ల సైదులు, సర్పంచులు వీరబోయిన నాగరాజు, బూర సరిత - రమేష్ గౌడ్, నాయకులు తవిటి సైదులు, ఆవుల రవి, దర్శనపు శ్రీను,కోదడాల సైదులు,బోడ మల్లేష్ యాదవ్, నల్లబోతు సైదులు,తవిటి లక్ష్మణ్, గొడుగు రమేష్, బూర నాగరాజు, పగిళ్ల మహేందర్, కొండేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి..

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

- **డీజేలకు ఎలాంటి అనుమతులు లేవు.. పూర్తిగా నిషేధం.**
- **రాత్రి 10 గంటలకు లౌడ్‌స్పీకర్లు నిలిపివేయాలి.**
- **విద్యుత్ ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**
- **సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.**



**సూర్యాపేట** దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బతుకమ్మ పండుగ దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు.పోలీసు సూచనలు:1. డీజేలు పూర్తిగా నిషేధం: డీజేలు, డీజే మిక్సర్లు, హై-ఫై సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతులు లేవు. అధిక శబ్దాలతో ప్రజలకు, వృద్ధులకు, గుండె సంబంధిత సమస్యలు, బీపీ ఉన్నవారికి, విద్యార్థులకు ఇబ్బందులు కలిగించరాదు. 2. లౌడ్‌స్పీకర్ల సమయపాలన: రాత్రి 10 గంటలలోపు లౌడ్‌స్పీకర్లు నిలిపివేయాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. 3. మహిళల భద్రత: ఉత్సవ మండపాలను సందర్శించే మహిళలు, యువతుల పట్ల ఎలాంటి ఈవ్‌టీజింగ్ జరగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వరాదు. 4. మండపాల వద్ద విద్యుత్ భద్రత: నాణ్యమైన విద్యుత్ వైర్లు, పీవీసీ పైపులు, సురక్షిత కవర్లు ఉన్న లైట్లు మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ తీగలకు విగ్రహాలు, షెడ్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షపు నీరు లోపలికి రాకుండా పటిష్టమైన షెడ్లు ఏర్పాటు చేయాలి. 5. అగ్ని ప్రమాదాల నివారణ: ప్రతి మండపం వద్ద ముందస్తు జాగ్రత్తగా రెండు బకెట్ల నీరు, రెండు బకెట్ల ఇసుక, ఫైర్ బాల్స్ అందుబాటులో ఉంచుకోవాలి. అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. 6. మండపాల పటిష్టత: విగ్రహాలు ఏర్పాటు చేసే వేదిక బలంగా ఉండాలి. మండపాల వద్ద జంతువులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ పద్ధతి అమలు చేయాలి. బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలి. 7. కమిటీ సభ్యుల విధులు: ప్రతి మండపం వద్ద ఉదయం, రాత్రి వేళల్లో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి. పోలీసుల తనిఖీల సమయంలో నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలి. ప్రతి మండపం వద్ద పోలీసుల తనిఖీల కోసం పాయింట్ పుస్తకం నిర్వహించాలి. 8. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై అప్రమత్తత: అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద బ్యాగులు లేదా ప్లాస్టిక్ సంచులు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పుకార్లను నమ్మరాదు, వ్యాప్తి చేయరాదు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 9. ఉత్సవాల వివరాలు ముందుగా తెలియజేయాలి: మండలి పూర్తి వివరాలు, విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం, నిమజ్జనం తేదీ, సమయం, వెళ్లే మార్గం తదితర వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేయాలి. నిర్వాహకులు సమీప పోలీస్ సిబ్బంది ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలి. 10. నీరు, విద్యుత్ వృథా చేయరాదు: ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలి. విద్యుత్‌ను వృథా చేయకుండా జాగ్రత్తలు పాటించాలి. 11. మద్యం, జూదం, టపాసులకు దూరంగా ఉండాలి: ఉత్సవాల సందర్భంగా మద్యం సేవించడం, పేకాట ఆడటం, టపాసులు కాల్చడం వంటి చర్యలకు పాల్పడరాదు. యువత సంయమనం పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొనాలి. 12. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి: నిమజ్జనం రోజున పోలీసుల సూచనలు, నిర్దేశించిన మార్గాలు, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలి. విగ్రహాలు, రథాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలి. రథాలు, వాహనాలను క్రమపద్ధతిలో ముందుకు సాగించేలా చర్యలు తీసుకోవాలి. నిమజ్జనం మార్గంలో విద్యుత్ తీగలు, ఇతర అడ్డంకులు ఉన్నాయో ముందుగానే పరిశీలించాలి. 13. నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు: చెరువులు, కాలువలు, బావులు, నదులు లేదా ఇతర నీటి వనరుల్లో విగ్రహాల నిమజ్జనం చేసే సమయంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. లోతు తెలియని నీటి ప్రాంతాల్లోకి వెళ్లరాదు. ఈత వచ్చిన పెద్దల పర్యవేక్షణలోనే నిమజ్జనం నిర్వహించాలి. చిన్నపిల్లలను నీటి ప్రాంతాలకు దూరంగా ఉంచాలి. 14. ప్రమాదకర విన్యాసాలు చేయరాదు: నిమజ్జనం సమయంలో విన్యాసాలు చేయడం, ప్రమాదకరంగా నీటిలోకి దిగడం, సెల్‌ఫోన్లతో సెల్ఫీలు తీసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం చేయరాదు. జనసమూహంలో చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి. 15. భజన కార్యక్రమాలకు నిబంధనలు: నిమజ్జనం సందర్భంగా భజనలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించేవారు సంబంధిత అనుమతులు తీసుకొని, పోలీసుల సూచనల మేరకు భక్తిభావంతో కార్యక్రమాలు నిర్వహించాలి. 16. నిరంతర పోలీస్ నిఘా: దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, మండపాల వద్ద నిరంతర పోలీస్ నిఘా ఉంటుంది. ప్రజలకు అసౌకర్యం కలిగించే సంఘటనలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే సమీప పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలి.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, కమిటీ సభ్యులు, భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# పండగ పూటా పస్తులేనా మూడు నెలలుగా జీతాల్లేక బస్తీ దవాఖానల సిబ్బంది అవస్థలు

**హైదరాబాద్, అక్టోబర్ 10 :** రాష్ట్ర వ్యాప్తంగా బస్తీ దవాఖానల్లో 476 మంది వైద్యులు, స్టాఫ్ నర్సులు 350 మంది, సపోర్టింగ్ స్టాఫ్ 400 మంది పనిచేస్తున్నారు. వీరికి సర్కార్ మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఇంటి అద్దెలు, స్కూల్ ఫీజులు, రోజువారీ సరుకుల కొనుగోలు, రవాణా ఖర్చులు కష్టంగా మారాయని వాపోతున్నారు. ఈ నెలలో దసరా పండగ ఉండగా.. జీతాలు రాకపోవడంతో పండగ జరుపుకొనేది ఎలా? అని ఆందోళన చెందుతున్నారు.బస్తీ దవాఖానల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం తగదని మండిపడుతున్నారు. పెండింగ్ జీతాల చెల్లింపు విషయంలో ఆరోగ్యశాఖ మంత్రి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నించినా దొరకడం లేదని పలువురు ఉద్యోగులు వాపోయారు. ఇక ఉన్నతాధికారుల దృష్టికి వేతనాల సమస్య తీసుకెళ్తే..వీరికి సర్కార్ మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఇంటి అద్దెలు, స్కూల్ ఫీజులు, రోజువారీ సరుకుల కొనుగోలు, రవాణా ఖర్చులు కష్టంగా మారాయని వాపోతున్నారు. ఈ నెలలో దసరా పండగ ఉండగా.. జీతాలు రాకపోవడంతో పండగ జరుపుకొనేది ఎలా? అని ఆందోళన చెందుతున్నారు.బస్తీ దవాఖానల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం తగదని మండిపడుతున్నారు. కంటిన్యూయేషన్ ఆర్డర్ లేదని, బడ్జెట్ లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వైద్యులకు జీతాలు చెల్లించని పరిస్థితిని గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే తమకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న తమను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరుతున్నారు.




# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



**మాడ్గులపల్లి, అక్టోబర్ 10 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలుమాడుగులపల్లి మండలంలోని కన్నెకల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ దగ్గర మహిళలు, ఆడపడుచులు వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకొచ్చి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీక అని అన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించాలని పేర్కొన్నారు.బతుకమ్మ సంబరాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రతి ఒక్కరు తరచూ చేయించుకోవాల్సిన ముఖ్యమైన వైద్య పరీక్షలు ఇవే



రక్త పరీక్షల ద్వారా మన శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలు ఎలా ఉన్నాయి, ఐరన్ నిల్వలు సరిపోతున్నాయా, శరీరంలో వాపు సూచనలు ఉన్నాయా వంటి అనేక విషయాలను తెలుసుకోవచ్చు. అయితే, వైద్య పరీక్షల నివేదికల్లో ఉండే సంఖ్యలు, వైద్య పదాల అర్థాలు చాలామందికి సులభంగా అర్థం కావు. అందువల్ల నివేదికలోని ఏ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలో తెలుసుకోవడం ముఖ్యం. పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ తన సూచనల్లో భాగంగా ఐదు ముఖ్యమైన ఆరోగ్య సూచికలను వివరించారు. అవి హెచ్‌బీఏ1సీ, ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు, ఫెరిటిన్, ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్, హెచ్‌ఎస్-సీఆర్‌పీ. హెచ్‌బీఏ1సీ పరీక్ష గత మూడు నెలలుగా రక్తంలో చక్కెర స్థాయిలు సగటున ఎలా ఉన్నాయో తెలియజేస్తుంది. ఒకరోజు చేసిన పరీక్షలో వచ్చిన ఫలితాన్ని మాత్రమే కాకుండా, గత కొంతకాలంగా చక్కెర నియంత్రణ ఎలా ఉందో అంచనా వేయడానికి ఇది ఉపయోగపడుతుంది.రక్త పరీక్షల ద్వారా మన శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలు ఎలా ఉన్నాయి, ఐరన్ నిల్వలు సరిపోతున్నాయా, శరీరంలో వాపు సూచనలు ఉన్నాయా వంటి అనేక విషయాలను తెలుసుకోవచ్చు. అయితే, వైద్య పరీక్షల నివేదికల్లో ఉండే సంఖ్యలు, వైద్య పదాల అర్థాలు చాలామందికి సులభంగా అర్థం కావు. అందువల్ల నివేదికలోని ఏ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలో తెలుసుకోవడం ముఖ్యం. పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ తన సూచనల్లో భాగంగా ఐదు ముఖ్యమైన ఆరోగ్య సూచికలను వివరించారు. అవి హెచ్‌బీఏ1సీ, ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు, ఫెరిటిన్, ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్, హెచ్‌ఎస్-సీఆర్‌పీ. హెచ్‌బీఏ1సీ పరీక్ష గత మూడు నెలలుగా రక్తంలో చక్కెర స్థాయిలు సగటున ఎలా ఉన్నాయో తెలియజేస్తుంది. ఒకరోజు చేసిన పరీక్షలో వచ్చిన ఫలితాన్ని మాత్రమే కాకుండా, గత కొంతకాలంగా చక్కెర నియంత్రణ ఎలా ఉందో అంచనా వేయడానికి ఇది ఉపయోగపడుతుంది.ఎల్‌డీఎల్, హోమా-ఐఆర్.. ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు సాధారణంగా కొలెస్ట్రాల్ పరీక్షలో భాగంగా ఉంటాయి. ఎల్‌డీఎల్ ఒక రకమైన కొలెస్ట్రాల్ కాగా, ట్రైగ్లిజరైడ్లు రక్తంలో ఉండే కొవ్వు పదార్థాలు. వీటి స్థాయిల ద్వారా శరీరం కొవ్వులను, అదనపు కేలరీలను ఎలా వినియోగించుకుంటుందో అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఫెరిటిన్ పరీక్ష శరీరంలో నిల్వ ఉన్న ఐరన్ పరిమాణం గురించి తెలియజేస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ, ఫెరిటిన్ తక్కువగా ఉంటే శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినట్లు అర్థం అని భావించాలి. ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్ పరీక్షలు శరీరం ఇన్సులిన్‌ను ఎలా వినియోగించుకుంటుందో తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. వీటి ద్వారా ఇన్సులిన్ నిరోధకతను ప్రారంభ దశలో గుర్తించేందుకు వైద్యులకు సహాయపడతాయి. ఇక హెచ్‌ఎస్-సీఆర్‌పీ అనేది శరీరంలో వాపు లేదా ఇన్‌ఫ్లమేషన్‌కు సంబంధించిన సూచిక. గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి వైద్యులు ఇతర ఆరోగ్య వివరాలతోపాటు ఈ ఫలితాన్ని కూడా పరిశీలిస్తారు. ఈ విషయాలను గమనించాలి..అయితే, రక్త పరీక్షల ఫలితాలను అర్థం చేసుకునేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. పరీక్షకు ముందు తీసుకున్న ఆహారం, పానీయాలు, వాడుతున్న మందులు లేదా పోషకాహార సప్లిమెంట్లు, అధిక శారీరక వ్యాయామం వంటి అంశాలు కొన్ని పరీక్షల ఫలితాలపై ప్రభావం చూపిస్తాయి. నెలసరి సమయంలో కూడా కొన్ని పరీక్షల ఫలితాల్లో మార్పులు కనిపించే అవకాశం ఉంది. అందుకే పరీక్షకు ముందు ఉపవాసం ఉండడం లేదా కొన్ని ఆహారాలను తీసుకోకుండా ఉండడం వంటి సూచనలు ఇస్తే వాటిని తప్పనిసరిగా పాటించాలి. పరీక్షకు ఎలా సిద్ధం కావాలో వైద్యులు లేదా ఆరోగ్య నిపుణులు తెలియజేస్తారు. ఫలితాలు సాధ్యమైనంత కచ్చితంగా రావాలంటే వారి సూచనలను జాగ్రత్తగా అనుసరించాలి. వైద్య పరీక్షల నివేదికలను సరిగ్గా అర్థం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్య పరిస్థితిని మరింత మెరుగ్గా తెలుసుకునే వీలు ఉంటుంది.ఎల్‌డీఎల్, హోమా-ఐఆర్.. ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు సాధారణంగా కొలెస్ట్రాల్ పరీక్షలో భాగంగా ఉంటాయి. ఎల్‌డీఎల్ ఒక రకమైన కొలెస్ట్రాల్ కాగా, ట్రైగ్లిజరైడ్లు రక్తంలో ఉండే కొవ్వు పదార్థాలు. వీటి స్థాయిల ద్వారా శరీరం కొవ్వులను, అదనపు కేలరీలను ఎలా వినియోగించుకుంటుందో అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఫెరిటిన్ పరీక్ష శరీరంలో నిల్వ ఉన్న ఐరన్ పరిమాణం గురించి తెలియజేస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ, ఫెరిటిన్ తక్కువగా ఉంటే శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినట్లు అర్థం అని భావించాలి. ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్ పరీక్షలు శరీరం ఇన్సులిన్‌ను ఎలా వినియోగించుకుంటుందో తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. వీటి ద్వారా ఇన్సులిన్ నిరోధకతను ప్రారంభ దశలో గుర్తించేందుకు వైద్యులకు సహాయపడతాయి. ట్రైగ్లిజరైడ్లు రక్తంలో ఉండే కొవ్వు పదార్థాలు. వీటి స్థాయిల ద్వారా శరీరం కొవ్వులను, అదనపు కేలరీలను ఎలా వినియోగించుకుంటుందో అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఫెరిటిన్ పరీక్ష శరీరంలో నిల్వ ఉన్న ఐరన్ పరిమాణం గురించి తెలియజేస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ, ఫెరిటిన్ తక్కువగా ఉంటే శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినట్లు అర్థం అని భావించాలి. ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్ పరీక్షలు శరీరం ఇన్సులిన్‌ను ఎలా వినియోగించుకుంటుందో తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. వీటి ద్వారా ఇన్సులిన్ నిరోధకతను ప్రారంభ దశలో గుర్తించేందుకు వైద్యులకు సహాయపడతాయి. ఇక హెచ్‌ఎస్-సీఆర్‌పీ అనేది శరీరంలో వాపు లేదా ఇన్‌ఫ్లమేషన్‌కు సంబంధించిన సూచిక. గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి వైద్యులు ఇతర ఆరోగ్య వివరాలతోపాటు ఈ ఫలితాన్ని కూడా పరిశీలిస్తారు. ఈ విషయాలను గమనించాలి...ఎల్‌డీఎల్, హోమా-ఐఆర్..ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, సాధారణంగా కొలెస్ట్రాల్ పరీక్షలో భాగంగా ఉంటాయి. ఎల్‌డీఎల్ ఒక రకమైన కొలెస్ట్రాల్ కాగా, ట్రైగ్లిజరైడ్లు రక్తంలో ఉండే కొవ్వు పదార్థాలు. వీటి స్థాయిల ద్వారా శరీరం కొవ్వులను, అదనపు కేలరీలను ఎలా వినియోగించుకుంటుందో అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఫెరిటిన్ పరీక్ష శరీరంలో నిల్వ ఉన్న ఐరన్ పరిమాణం గురించి తెలియజేస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ, ఫెరిటిన్ తక్కువగా ఉంటే శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినట్లు అర్థం అని భావించాలి. ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్ పరీక్షలు శరీరం ఇన్సులిన్‌ను ఎలా వినియోగించుకుంటుందో తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. వీటి ద్వారా ఇన్సులిన్ నిరోధకతను ప్రారంభ దశలో గుర్తించేందుకు వైద్యులకు సహాయపడతాయి.అయితే, రక్త పరీక్షల ఫలితాలను అర్థం చేసుకునేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. పరీక్షకు ముందు తీసుకున్న ఆహారం, పానీయాలు, వాడుతున్న మందులు లేదా పోషకాహార సప్లిమెంట్లు, అధిక శారీరక వ్యాయామం వంటి అంశాలు కొన్ని పరీక్షల ఫలితాలపై ప్రభావం చూపిస్తాయి. నెలసరి సమయంలో కూడా కొన్ని పరీక్షల ఫలితాల్లో మార్పులు కనిపించే అవకాశం ఉంది. అందుకే పరీక్షకు ముందు ఉపవాసం ఉండడం లేదా కొన్ని ఆహారాలను తీసుకోకుండా ఉండడం వంటి సూచనలు ఇస్తే వాటిని తప్పనిసరిగా పాటించాలి. ఒకరోజు చేసిన పరీక్షలో వచ్చిన ఫలితాన్ని మాత్రమే కాకుండా, గత కొంతకాలంగా చక్కెర నియంత్రణ ఎలా ఉందో అంచనా వేయడానికి ఇది ఉపయోగపడుతుంది.రక్త పరీక్షల ద్వారా మన శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలు ఎలా ఉన్నాయి, వీటి స్థాయిల ద్వారా శరీరం కొవ్వులను, అదనపు కేలరీలను ఎలా వినియోగించుకుంటుందో అర్థం చేసుకోవడానికి వీలవుతుంది ఐరన్ నిల్వలు సరిపోతున్నాయా, శరీరంలో వాపు సూచనలు ఉన్నాయా వంటి అనేక విషయాలను తెలుసుకోవచ్చు.

అయితే, వైద్య పరీక్షల నివేదికల్లో ఉండే సంఖ్యలు, వైద్య పదాల అర్థాలు చాలామందికి సులభంగా అర్థం కావు. అందువల్ల నివేదికలోని ఏ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలో తెలుసుకోవడం ముఖ్యం. పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ తన సూచనల్లో భాగంగా ఐదు ముఖ్యమైన ఆరోగ్య సూచికలను వివరించారు.పరీక్షకు ఎలా సిద్ధం కావాలో వైద్యులు లేదా ఆరోగ్య నిపుణులు తెలియజేస్తారు.ఫలితాలు సాధ్యమైనంత కచ్చితంగా రావాలంటే వారి సూచనలను జాగ్రత్తగా అనుసరించాలి. వైద్య పరీక్షల నివేదికలను సరిగ్గా అర్థం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్య పరిస్థితిని మరింత మెరుగ్గా తెలుసుకునే వీలు ఉంటుంది.

## హైదరాబాద్‌లోని మేనేజ్‌లో పీజీడీఎం (ఏబీఎం) 10వ స్నాతకోత్సవం జరిగింది



**హైదరాబాద్, అక్టోబర్ 10, 2026:** పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్) ళిపీజీడీఎం (ఏబీఎం)రి 2024--26 బ్యాచ్ యొక్క 10వ స్నాతకోత్సవం అక్టోబర్ 10, 2026న హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్)లో విజయవంతంగా జరిగింది. వ్యవసాయ నిర్వహణలో మేనేజ్ యొక్క 30 ఏళ్ల వారసత్వంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచిన ఈ కార్యక్రమం, పట్టభద్రులైన విద్యార్థుల విద్యా విజయాలను మరియు వృత్తిపరమైన పరివర్తనను వేడుకగా జరుపుకుంది.

భారత ప్రభుత్వ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, గౌరవనీయ జాయింట్ సెక్రటరీ (పరిపాలన జీసీ, విస్తరణ పప్పుధాన్యాల మిషన్) మరియు మేనేజ్, హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ అయిన శ్రీ సంజయ్ కుమార్ అగర్వాల్, ఐఏఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పట్టభద్రులైన విద్యార్థులకు పీజీడీఎం (ఏబీఎం) డిప్లొమాలను అందజేసి, ప్రతిభావంతులైన విద్యార్థులకు పతకాలను ప్రదానం చేసి, స్నాతకోత్సవ ప్రసంగం చేశారు.

## డ్రైవర్లకు రక్షణ కల్పించాలంటూ ఆందోళన



**చింతలపూడి: అక్టోబర్ 10:** ప్రైవేటు యాజమాన్యాలలో పనిచేసే డ్రైవర్లకు రక్షణ కల్పించాలంటూ డ్రైవర్లు ఆందోళన నిర్వహించారు. చింత లపూడి శ్రీ చైతన్య స్కూల్లో పనిచేసే డ్రైవర్ పామర్తి సాయి శుక్రవారం విధులు ముగించు కుని ఇంటికి తిరిగి వెళుతుండగా చింతలపూడి కోర్టు సమీపంలో పుల్లల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ డీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. కామవరపుకోట మండలం జిలకర గూడెం గ్రామానికి చెందిన పామర్తి సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సాయికి ఏడాది పాప భార్య తల్లిదండ్రులు ఉన్నారని, కుటుంబానికి జీవనాధారమైన సాయి మృతి చెందటంతో జీవనోపాధి కోల్పోయారని డ్రైవర్లు పేర్కొన్నారు. చైతన్య స్కూల్ వద్ద డ్రైవర్లు మాట్లాడుతూ రక్షణ లేని జీవితాలు గడుపుతున్న డ్రైవర్లకు భరోసా కల్పించాలని, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయి కుటుంబాన్ని శ్రీ చైతన్య యాజమాన్యం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అందరితో కలుపుగోలుగా ఉండి కుర్రాళ్ళతో మంచి సంబంధం బాంధవ్యాలు కలిగి ఉండటంతో సాయి అంతిమయాత్రలో అధిక స్థాయిలో యువకులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కంటమనేని అంజి మూర్తి, బేతిన వెంకట్రావు, గోరింక దాసు తదితరులు సాయి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. జిలకరగూడెంలో విషాదఛాయలు:-చింతలపూడి కోర్టు సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జీలకర్రగూడెం గ్రామానికి చెందిన పామర్తి సాయి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. దీంతో జీలకర్రగూడెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సాయి కి ఏడాది పాప, భార్య అన్నారు

## కారేపల్లి మండలంలో ఘనంగా 'ఎంగిలిపూల బతుకమ్మ' వేడుకలు.



**కారేపల్లి, అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజైన ఎంగిలిపూల బతుకమ్మ సంబురాల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రకృతిలో లభించే రంగురంగుల, తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మను మహిళలు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఎంగిలిపూల బతుకమ్మను పునస్కరించుకొని తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో మహిళ లు బతుకమ్మలను ఆకర్షణీయంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి పురాణ, ఇతిహాసాల పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. లిపూల బతుకమ్మ సంబు రాల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో మహి ళలు భక్తిశ్రద్ధలతో, ప్రతి ఏటా ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ పండుగలో ఎంగిలిపూల బతుకమ్మకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

## ACB వలలో మహబూబాబాద్ సివిల్ సప్లైస్ విభాగం జిల్లా మేనేజర్ (టెక్నికల్)

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్
- మహబూబాబాద్ సివిల్ సప్లైస్ విభాగం జిల్లా మేనేజర్ (టెక్నికల్)పై అక్రమ ఆస్తుల కేసు



**తెలంగాణ, హైదరాబాద్:** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ , సివిల్ సప్లైస్ విభాగం జిల్లా మేనేజర్ (టెక్నికల్) శ్రీ వి. నరసింహారావుపై అక్రమ ఆస్తుల కేసును నమోదు చేసింది. ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా మేనేజర్‌గా పనిచేస్తున్న మరియు గతంలో ఖమ్మం కలెక్టరేట్‌లో పనిచేసిన ఈ అధికారి, తన సర్వీసు కాలంలో అవినీతి పద్ధతులు మరియు అక్రమ మార్గాల ద్వారా ఆస్తులను కూడబెట్టారని ఆరోపణలు ఉన్నాయి. 2016లో సవరించిన అవినీతి నిరోధక చట్టం-1988లోని సెక్షన్ 13(1) మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇది శిక్షార్హమైన నేరం కావడంతో, ఈ కేసును నమోదు చేయడానికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. దీనికి సంబంధించి, సదరు అధికారి, వారి బంధువులు మరియు సన్నిహితులకు చెందిన 7 ప్రదేశాలలో ప్రాథమిక సోదాలు నిర్వహించబడ్డాయి.ఈ సోదాల సమయంలో అనేక స్థిర మరియు చర ఆస్తులు గుర్తించబడ్డాయి. ఆస్తి వివరాల నివేదికలో పేర్కొన్న వివరాలు క్లుప్తంగా కింద ఇవ్వబడ్డాయి: స్థిర ఆస్తులు1. ఖాళీ స్థలాలు: ఖమ్మం జిల్లాలోని బోలేపల్లి, రఘునాథపాలెం మరియు వెలుగుమట్ల ప్రాంతాలలో మొత్తం 1,230.16 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఐదు ఖాళీ స్థలాలు సదరు అధికారి మరియు వారి భార్య పేర్ల మీద ఉన్నాయి. వీటి మొత్తం డాక్యుమెంట్/రిజిస్ట్రేషన్ విలువ రూ. 30,72,000/-2. వ్యవసాయ భూములు: సూర్యాపేట జిల్లా, మోతే మండలంలోని కమట చెరువు (సుమారు 1.00 ఎకరం), స్కంద (21.3 ఎకరాలు) మరియు నామవరం (331 ఎకరాలు) ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ భూములు. ఇవి అనుమానిత అధికారి మరియు అతని కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్నాయి. స్కంద భూమికి సంబంధించి నమోదిత పత్రం/రిజిస్ట్రేషన్ విలువ రూ. 76,00,000/- మరియు ఒప్పంద విలువ రూ. 6,54,75,000/-. నామవరం వద్ద ఉన్న రెండు భూమి భాగాలకు సంబంధించి, ఒక్కోదానికి పత్రం విలువ రూ. 19,25,000/- మరియు ఒప్పంద విలువ రూ. 1,92,50,000/-.3. భవనాలు/ఇళ్లు: ఖమ్మం, కవిరాజ్ నగర్‌లో 2 మరియు 4 భవనాలు; అలాగే బరామల్‌గూడ, సాగర్ ఎన్‌క్లేవ్‌లో గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు కలిగిన ఇల్లు. ఇవి అనుమానిత అధికారి, అతని భార్య మరియు మామగారి పేర్లపై ఉన్నాయి. వీటి మొత్తం పత్రం విలువ రూ. 1,58,00,000/-.చరాస్తులు వాహనాలు: హ్యుందాయ్ క్రెటా కారు04 4975) -రూ. 18,49, 759/- 04 4772) - రూ. 1,05,000/-; మరియు హోండా యాక్టివా 4+ 04 2517) - రూ. 50,000/-. గృహోపకరణాలు: రూ. 33, 48,400/-; బంగారం మరియు... అనుమానిత అధికారి నివాసం నుండి సుమారు 380.97 గ్రాముల బంగారం, 331.58 గ్రాముల వెండి ఆభరణాలు (వీటి మొత్తం విలువ రూ. 9,31, 321) మరియు రూ. 15,600 నగదు స్వాధీనం చేసుకోబడ్డాయి.ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ. 9,41,06,975 (తొమ్మిది కోట్ల నలభై ఒక్క లక్షల ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు). పైన పేర్కొన్న స్థిరాస్తుల మార్కెట్ విలువ, వాటి డాక్యుమెంట్/రిజిస్ట్రేషన్ విలువ కంటే చాలా ఎక్కువగా ఉంటుందని అంచనా. గుర్తించిన ఆస్తులకు సంబంధించిన యాజమాన్యం, వాటిని పొందిన విధానం, లావాదేవీల స్వభావం మరియు నిధుల మూలాలపై తదుపరి పరిశీలన మరియు దర్యాప్తు జరుగుతోంది. బినామీ పేరుతో ఒక రైస్ మిల్లును కూడా కొనుగోలు చేసినట్లు అనుమానం ఉంది; కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా దాని యాజమాన్యం మరియు పెట్టుబడి మూలాలను పరిశీలిస్తున్నారు.దర్యాప్తు కొనసాగుతోంది. చట్టపరమైన చర్యల కోసం ప్రజలు ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. సమాచారం అందించేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

## 30 ఏళ్లు దాటిన తరువాత కండరాల నిర్మాణం సాధ్యం కాదా.. నిపుణులు ఏం చెబుతున్నారు.



ఇరవై ఏళ్ల వయసులో కండరాలను పెంచుకోవడం సులభమా? ముప్పై ఏళ్ల వయసులోనూ అదే స్థాయిలో కండరాలను అభివృద్ధి చేసుకోవచ్చా? బరువులతో వ్యాయామం ప్రారంభించే చాలామందికి ఈ సందేహాలు ఎదురవుతుంటాయి. వయసు పెరిగే కొద్దీ శరీరం కోలుకునే వేగం, కొన్ని శారీరక ప్రక్రియల్లో మార్పులు వస్తాయి. అయితే, ముప్పై ఏళ్లు దాటగానే కండరాలను పెంచుకోవడం కష్టమైపోతుందని భావించాల్సిన అవసరం లేదు. సరైన వ్యాయామం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం, నాణ్యమైన నిద్ర, శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వడం వంటి అలవాట్లతో ముప్పై ఏళ్ల వయసులోనూ కండరాలను బలంగా, దృఢంగా తీర్చిదిద్దు కోవచ్చు. ఇరవై ఏళ్ల వయసులో హార్మోన్ల స్థాయిలు, శరీరం వ్యాయామానికి అలవాటు పడే సామర్థ్యం, కోలుకునే వేగం అనుకూలంగా ఉంటాయి. దీంతో కొందరు కఠినమైన వ్యాయామాలను సులభంగా తట్టుకుని త్వరగా కోలుకుంటారు. అయితే, ఇరవై ఏళ్ల వయసులో ఉన్న ప్రతి ఒక్కరికీ కండరాలు వేగంగా పెరుగుతాయని చెప్పలేం. వ్యాయామంలో క్రమబద్ధత, ఆహారం, నిద్ర, ఒత్తిడి, జన్యుపరమైన అంశాలు కూడా కండరాల పెరుగుదలపై ప్రభావం చూపుతాయి. ఇరవై ఏళ్ల వయసులో సరిగ్గా వ్యాయామం చేయని వారికంటే, ముప్పై ఏళ్ల వయసులో క్రమబద్ధమైన వ్యాయామం ప్రారంభించిన వారు మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది.కండరాల నిర్మాణం వీలవుతుందా..ముప్పై ఏళ్లు దాటినంత మాత్రాన కండరాలను పెంచుకునే సామర్థ్యం తగ్గిపోదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వయసులో కొందరికి వ్యాయామం తర్వాత శరీరం కోలుకోవడానికి కొంత ఎక్కువ సమయం పడుతుంది. ముఖ్యంగా అధిక తీవ్రతతో వ్యాయామం చేయడం, తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి పరిస్థితుల్లో ఈ మార్పు ఎక్కువగా కనిపిస్తుంది. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, ఒత్తిడి కారణంగా విశ్రాంతికి సమయం తగ్గడం కూడా దీనికి కారణం అవుతాయి. ఇరవై ఏళ్ల వారైనా, ముప్పై ఏళ్ల వారైనా కండరాలు అభివృద్ధి చెందాలంటే వాటికి తగిన వ్యాయామ ప్రేరణ అవసరం. ఇందుకోసం క్రమంగా బరువులు పెంచడం, పునరావృతాల సంఖ్యను పెంచడం, వ్యాయామ సెట్లు లేదా మొత్తం వ్యాయామ పరిమాణాన్ని అవసరానికి అనుగుణంగా పెంచడం వంటి పద్ధతులను అనుసరించాలి. అయితే, బరువులు పెంచే సమయంలో సరైన పద్ధతిలో వ్యాయామం చేయడం ముఖ్యం. వ్యాయామశాలలో ఎక్కువ సమయం గడిపినంత మాత్రాన కండరాలు ఎక్కువగా పెరుగుతాయని భావించకూడదు. కండరాలకు తగిన శ్రమ కల్పించడంతోపాటు, అవి కోలుకునేందుకు అవసరమైన సమయాన్ని కూడా ఇవ్వాలి.ఆహారం కూడా ముఖ్యమే..కండరాల పెరుగుదలకు వ్యాయామంతోపాటు ఆహారం కూడా కీలకం. వ్యాయామం కండరాల అభివృద్ధికి ప్రేరణనిస్తే, ఆహారంలోని పోషకాలు వాటి మరమ్మత్తు, పెరుగుదలకు అవసరమైన పదార్థాలను అందిస్తాయి. అందువల్ల రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవాలి. గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, చికెన్, తక్కువ కొవ్వు కలిగిన మాంసం, సోయా, బీన్స్, పప్పుధాన్యాలు వంటి వాటి ద్వారా ప్రోటీన్ పొందవచ్చు. ప్రోటీన్‌తోపాటు రోజంతా తీసుకునే మొత్తం కేలరీలు, ఆహార నాణ్యత కూడా ముఖ్యమే. కండరాలను పెంచుకోవాలనే లక్ష్యానికి అనుగుణంగా సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. అలాగే, నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి. నిరంతరం సరిపడా నిద్ర లేకపోతే శరీరం కోలుకునే ప్రక్రియ, శక్తి స్థాయిలు, వ్యాయామ సామర్థ్యం దెబ్బతింటాయి. వారంలో ఆరు రోజులు వ్యాయామం చేసినా, సరిగా నిద్రపోని వ్యక్తికి ఆశించిన ఫలితాలు రావు. తగినంత విశ్రాంతితో కూడిన వ్యాయామ ప్రణాళికను పాటించే వ్యక్తి మెరుగైన పురోగతి సాధిస్తారు. ముఖ్యంగా ముప్పై ఏళ్ల వయసులో ఉద్యోగం, కుటుంబ బాధ్యతల మధ్య నిద్రకు, విశ్రాంతికి సమయం కేటాయించడం అవసరం.ఫలితాలను ప్రభావితం చేసే అంశాలివే..కండరాల పెరుగుదల అనేది కేవలం వ్యాయామశాలకు వెళ్లడంపైనే ఆధారపడదు. అధిక ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం, క్రమం తప్పిన భోజనం, వ్యాయామంలో స్థిరత్వం లేకపోవడం వంటివి కూడా ఫలితాలను ప్రభావితం చేస్తాయి. అందుకే ఒకే వయసులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు వేర్వేరు ఫలితాలు వస్తాయి. వ్యాయామం, ఆహారం, నిద్ర, ఒత్తిడి నియంత్రణపై శ్రద్ధ పెట్టే వ్యక్తి ముప్పై ఏళ్ల వయసులో వ్యాయామం ప్రారంభించినప్పటికీ మంచి ఫలితాలు సాధించవచ్చు.ఈ వయసులో కొందరికి వ్యాయామం తర్వాత శరీరం కోలుకోవడానికి కొంత ఎక్కువ సమయం పడుతుంది. ముఖ్యంగా అధిక తీవ్రతతో వ్యాయామం చేయడం, తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి పరిస్థితుల్లో ఈ మార్పు ఎక్కువగా కనిపిస్తుంది. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, ఒత్తిడి కారణంగా విశ్రాంతికి సమయం తగ్గడం కూడా దీనికి కారణం అవుతాయి. ఇరవై ఏళ్ల వారైనా, ముప్పై ఏళ్ల వారైనా కండరాలు అభివృద్ధి చెందాలంటే వాటికి తగిన వ్యాయామ ప్రేరణ అవసరం. ఇందుకోసం క్రమంగా బరువులు పెంచడం, పునరావృతాల సంఖ్యను పెంచడం, వ్యాయామ సెట్లు లేదా మొత్తం వ్యాయామ పరిమాణాన్ని అవసరానికి అనుగుణంగా పెంచడం వంటి పద్ధతులను అనుసరించాలి. అయితే, బరువులు పెంచే సమయంలో సరైన పద్ధతిలో వ్యాయామం చేయడం ముఖ్యం. వ్యాయామశాలలో ఎక్కువ సమయం గడిపినంత మాత్రాన కండరాలు ఎక్కువగా పెరుగుతాయని భావించకూడదు. కండరాలకు తగిన శ్రమ కల్పించడంతోపాటు, అవి కోలుకునేందుకు అవసరమైన సమయాన్ని కూడా ఇవ్వాలి.గతంలో తీవ్రమైన వ్యాయామం చేయని వారు కూడా ముప్పై లేదా ముప్పై రెండేళ్ల వయసులో సరైన ప్రణాళికతో బరువులతో వ్యాయామం ప్రారం భిస్తే కండరాల బలం, పరిమాణంలో గణనీయ మైన మార్పులను సాధించవచ్చు. దీనికి వయ సు కంటే క్రమబద్ధత ఎంతో ముఖ్యం. సరైన వ్యాయామ ప్రణాళికను అనుసరించడం, క్రమం గా వ్యాయామ తీవ్రతను పెంచడం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం, నాణ్యమైన నిద్ర పొందడం, కండరాలకు విశ్రాంతి ఇవ్వడం, ఒత్తిడిని నియంత్రించడం, దీర్ఘకాలం పాటు వ్యాయామాన్ని కొనసాగించడం ముఖ్యమైన అంశాలు. విశ్రాంతి కూడా ముఖ్యమే..ముప్పై ఏళ్ల వయసులో వ్యాయామం చేసే వారు తమ శరీరం స్పందించే తీరును బట్టి వ్యాయామ పరిమాణాన్ని, విశ్రాంతి సమయాన్ని సర్దుబాటు చేసుకోవాలి. అధిక పరిమాణంలో వ్యాయామం చేయడం కంటే అవసరానికి తగిన శిక్షణను ఎంచుకోవడం మంచిది. కఠినమైన వ్యాయా మాల మధ్య తగినంత విశ్రాంతి తీసుకోవాలి. కండరాల నొప్పి ఎక్కువకాలం కొనసాగడం లేదా వ్యాయామ సామర్థ్యం తగ్గిపోవడం వంటి లక్షణాలను గమనించాలి. అయితే, బరువులు పెంచే సమయంలో సరైన పద్ధతిలో వ్యాయామం చేయడం ముఖ్యం. వ్యాయామశాలలో ఎక్కువ సమయం గడిపినంత మాత్రాన కండరాలు ఎక్కువగా పెరుగుతాయని భావించకూడదు. కండరాలకు తగిన శ్రమ కల్పించడంతోపాటు, ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, ఒత్తిడి కారణంగా విశ్రాంతికి సమయం తగ్గడం కూడా దీనికి కారణం అవుతాయి. ఇరవై ఏళ్ల వారైనా, ముప్పై ఏళ్ల వారైనా కండరాలు అభివృద్ధి చెందాలంటే వాటికి తగిన వ్యాయామ ప్రేరణ అవసరం. ఇందుకోసం క్రమంగా బరువులు పెంచడం, పునరావృతాల సంఖ్యను పెంచడం, వ్యాయామ సెట్లు లేదా మొత్తం వ్యాయామ పరిమాణాన్ని అవసరానికి అనుగుణంగా పెంచడం వంటి పద్ధతులను అనుసరించాలి. అవి కోలుకునేందుకు అవసరమైన సమయాన్ని కూడా ఇవ్వాలి.ఇరవై ఏళ్ల వారైనా, ముప్పై ఏళ్ల వారైనా కండరాలు అభివృద్ధి చెందాలంటే వాటికి తగిన వ్యాయామ ప్రేరణ అవసరం. ఇందుకోసం క్రమంగా బరువులు పెంచడం, పునరావృతాల సంఖ్యను పెంచడం, వ్యాయామ సెట్లు లేదా మొత్తం వ్యాయామ పరిమాణాన్ని అవసరానికి అనుగుణంగా పెంచడం వంటి పద్ధతులను అనుసరించాలి

. గతంలో తీవ్రమైన వ్యాయామం చేయని వారు కూడా ముప్పై లేదా ముప్పై రెండేళ్ల వయసులో సరైన ప్రణాళికతో బరువులతో వ్యాయామం ప్రారం భిస్తే కండరాల బలం, పరిమాణంలో గణనీయ మైన మార్పులను సాధించవచ్చు. దీనికి వయసు కంటే క్రమబద్ధత ఎంతో ముఖ్యం.

అయితే, ముప్పై ఏళ్లు వచ్చాయని బరువులు ఎత్తడం మానేయాల్సిన అవసరం లేదు. ఇరవై ఏళ్ల వయసులో శరీరం త్వరగా కోలుకోవడం వంటి కొన్ని ప్రయోజనాలు ఉంటాయి. అయినప్పటికీ, సరైన వ్యాయామం, పోషకాహారం, నాణ్యమైన నిద్ర, తగిన విశ్రాంతి, దీర్ఘకాలిక క్రమబద్ధతతో ముప్పై ఏళ్ల వయసులోనూ, ఆ తర్వాత కూడా కండరాలను బలంగా అభివృద్ధి చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## విద్యార్థి గుండుపై తబలా వాయించిన టీచర్.. వీడియో వైరల్‌తో సస్పెండ్





**లక్నో:** ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయుడు విద్యార్థి గుండుపై తబలా వాయించాడు. బిగ్గరగా నవ్వుతూ వీడియోను రికార్డ్ చేయించాడు. ఆ టీచర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో ఆయనపై విమర్శలతో పాటు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ ఉపాధ్యాయుడ్ని సస్పెండ్ చేశారు ఉత్తరప్రదేశ్‌లోని ఎటావా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సైఫాయి బ్లాక్‌లోని బిరౌలి ప్రాథమిక పాఠశాలలో అసిస్టెంట్ టీచర్‌గా దినేష్ కుమార్ మాథుర్ పని చేస్తున్నారు. అయితే గుండు చేయించుకున్న ఒక విద్యార్థిని ఆయన అవహేళన చేశారు. తరగతి గదిలోని కుర్చీలో ఆ టీచర్ కూర్చోగా ఆయన చుట్టూ నేలపై విద్యార్థులు కూర్చొని ఉన్నారు.కాగా, తన కుర్చీ ముందు నేలపై కూర్చొన్న ఆ విద్యార్థి గుండును తబలా మాదిరిగా టీచర్ దినేష్ కుమార్ మాథుర్ భావించారు.బిగ్గరగా నవ్వుతూ వీడియోను రికార్డ్ చేయించాడు. ఆ టీచర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో ఆయనపై విమర్శలతో పాటు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ ఉపాధ్యాయుడ్ని సస్పెండ్ చేశారు ఉత్తరప్రదేశ్‌లోని ఎటావా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సైఫాయి బ్లాక్‌లోని బిరౌలి ప్రాథమిక పాఠశాలలో అసిస్టెంట్ టీచర్‌గా దినేష్ కుమార్ మాథుర్ పని చేస్తున్నారు. అయితే గుండు చేయించుకున్న ఒక విద్యార్థిని ఆయన అవహేళన చేశారు. తరగతి గదిలోని కుర్చీలో ఆ టీచర్ కూర్చోగా ఆయన చుట్టూ నేలపై విద్యార్థులు కూర్చొని ఉన్నారు.సరదాగా చేతులతో ఉత్సాహంగా బాలుడి గుండుపై వాయిస్తూ బిగ్గరగా నవ్వారు. విద్యార్థులు కూడా ఇది చూసి నవ్వుల్లో మునిగిపోయారు. ఒకరు రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్‌ను ఆ టీచరే స్వయంగా తన ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో అప్‌లోడ్ చేశారు.మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.అయితే గుండు చేయించుకున్న ఒక విద్యార్థిని ఆయన అవహే ళన చేశారు దీంతో ఆ ఉపాధ్యాయుడి తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. అలాగే విద్యాశాఖకు ఆయనపై ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఉపాధ్యాయుడు దినేష్ కుమార్ మాథుర్‌ను తక్షణం సస్పెండ్ చేశారు.

# రెన్‌షా వీరోచిత ఇన్నింగ్స్.. ఆసీస్‌కు భారీ స్కోరు!

- 397 బంతుల్లో 190 పరుగులు..

**దక్షిణాఫ్రికాతో తొలి టెస్టులో ఆస్ట్రేలియా 390 ఆలౌట్**




డర్బన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా బ్యాటర్ మ్యాట్ రెన్‌షా అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా 124 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన సమయంలో క్రీజులో నిలదొక్కుకున్న రెన్‌షా, జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (43)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పి స్కోరును పెంచాడు.రెండో రోజు కూడా పట్టుదలగా బ్యాటింగ్ చేసిన రెన్‌షా సెంచరీతోపాటు 150 పరుగుల మైలురాయిని దాటాడు. నాథన్ లయన్‌తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 134 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. మొత్తం 397 బంతులు ఎదుర్కొని 190 పరుగులు చేసిన రెన్‌షా చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో ఆస్ట్రేలియా 137.2 ఓవర్లలో 390 పరుగులకు ఆలౌటైంది.దక్షిణాఫ్రికా బౌలర్లలో ముల్డర్ నాలుగు వికెట్లు, యాన్సెన్ మూడు, నోర్జే రెండు వికెట్లు పడగొట్టారు. రెన్‌షా కెరీర్‌లోనే అత్యుత్తమ టెస్టు స్కోరుతో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో గౌరవప్రదమైన స్కోరు అందించాడు.

# బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌లపై గంభీర్ అసంతృప్తి!

- బంతికి, బ్యాట్‌కు మధ్య సమాన పోటీ ఉండాలి.. బౌలర్ల కెరీర్‌లు కూడా ముఖ్యమే




**రాంచీ, అక్టోబర్ 10:** భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య రాంచీలో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో పిచ్ స్వభావంపై భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటర్లకు మాత్రమే అనుకూలంగా ఉండే పిచ్‌లతో క్రికెట్‌లో బంతికి, బ్యాట్‌కు మధ్య సమతుల్యత దెబ్బతింటోందని అభిప్రాయపడ్డాడు. ఇలాంటి పరిస్థితుల్లో బౌలర్లు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆశించిన ఫలితాలు సాధించడం కష్టమవుతోందని పేర్కొన్నాడు.రాంచీలో జరిగిన రెండో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఐదు వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. అయితే భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. వెస్టిండీస్ జట్టు 19 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో భారత్ ఆరు వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు భారీగా పరుగులు సాధించగా, బౌలర్లు పరుగులు నియంత్రించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మ్యాచ్ అనంతరం గంభీర్ మాట్లాడుతూ.. బ్యాట్‌కు, బంతికి మధ్య సమాన పోటీ ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని తెలిపాడు. కేవలం ఫోర్లు, సిక్సర్లు మాత్రమే కనిపించేలా కాకుండా బౌలర్లకూ అవకాశాలు కల్పించే పిచ్‌లు ఉండాలని అభిప్రాయపడ్డాడు. జాతీయ జట్టులో స్థానం సంపాదించేందుకు బౌలర్లు ఎంతో కష్టపడతారని, వారి శ్రమకు తగిన గుర్తింపు లభించేలా ఆట పరిస్థితులు ఉండాలని పేర్కొన్నాడు. బౌలర్ల కెరీర్‌లు కూడా ముఖ్యమేనని, సమతుల్యమైన పోటీ ఉన్నప్పుడే మెరుగైన క్రికెట్‌ను చూడగలమని స్పష్టం చేశాడు.అయితే ఓటమికి పిచ్‌ను మాత్రమే కారణంగా చూపలేమని గంభీర్ పేర్కొన్నాడు. భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో తమ జట్టు విఫలమైందని అంగీకరించాడు. వెస్టిండీస్ బ్యాటర్లు అద్భుతంగా ఆడారని ప్రశంసిస్తూ, ఇలాంటి పరిస్థితుల్లోనూ ప్రత్యర్థిని ఎలా నిలువరించాలో తమ జట్టు నేర్చుకోవాల్సి ఉందని తెలిపాడు. జట్టు ప్రదర్శనను మెరుగుపరుచుకునేందుకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నాడు.

బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌లు, మంచు ప్రభావం బౌలర్లకు సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో గంభీర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. క్రికెట్‌లో ఉత్కంఠ పెరగాలంటే బ్యాటర్లతో పాటు బౌలర్లకూ సమాన అవకాశాలు లభించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

# ఎలాన్ మస్క్‌పై వెంకటేశ్ ప్రసాద్ ఘాటు విమర్శలు!

**టెస్లా ప్రయోజనాల కోసం బీవైడీని అడ్డుకున్నారు.. భారత్ జాతీయ భద్రతపై నీతులు చెబుతున్నారు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** ప్రముఖ వ్యాపారవేత్త, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌పై భారత మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు అనుమతుల విషయంలో మస్క్ చేసిన వ్యాఖ్యలపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. తన వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా మస్క్ వ్యవహరిస్తున్నా రని విమర్శించారు.తన టెస్లా కార్ల అమ్మకాలు తగ్గుతాయనే భయంతో చైనాకు చెందిన బీవైడీ సంస్థ అమెరికా మార్కెట్‌లోకి రాకుండా అడ్డుకున్నారని వెంకటేశ్ ప్రసాద్ ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు భారత్ విషయానికి వచ్చేసరికి జాతీయ భద్రతా హక్కులను ప్రశ్నిస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. మస్క్ గొప్ప వ్యాపారవేత్త అయినప్పటికీ, ఆయన వైఖరిలో స్వార్థం కనిపిస్తోందని విమర్శించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో గతంలో మస్క్ విభేదించిన విషయాన్ని కూడా ప్రసాద్ ప్రస్తావించారు. ట్రంప్ పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉందని ఆరోపించిన మస్క్.. తన వ్యాపార ప్రయోజనాలకు ఇబ్బందులు ఎదురవుతాయనే పరిస్థితుల్లో మౌనం వహించారని వ్యాఖ్యానించారు. వ్యాపార ప్రయోజనాల కోసం ఒక విధంగా, ఇతర దేశాల విషయంలో మరో విధంగా మాట్లాడటం సరికాదని తన పోస్టులో అభిప్రాయపడ్డారు.

**స్టార్‌లింక్ అనుమతులపై వివాదం**

మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ భారత్‌లో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ప్రారంభించేందుకు అనుమతుల కోసం ప్రయత్నిస్తోంది. ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోందంటూ మస్క్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీని ఉద్దేశిస్తూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో కొన్ని ప్రాంతాలకు ఇంటర్నెట్ సదుపాయం సరిగా లేదని, స్టార్‌లింక్ సేవల ద్వారా విద్యార్థులకు, చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.మస్క్ వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించింది. శాటిలైట్ కమ్యూనికేషన్ సేవల విషయంలో ఎలాంటి సంస్థపైనా వివక్ష చూపడం లేదని స్పష్టం చేసింది. సంబంధిత సంస్థలు జాతీయ భద్రతా నిబంధనలను పాటించాల్సి ఉంటుందని, నిబంధనల ప్రకారమే అనుమతుల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపింది. స్టార్‌లింక్‌తో పాటు ఇతర సంస్థల దరఖాస్తులనూ నిబంధనల మేరకు పరిశీలిస్తున్నట్లు పేర్కొంది.ఈ నేపథ్యంలో వెంకటేశ్ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వ్యాపార పోటీ, జాతీయ భద్రత, శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు అనుమతుల అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

# సీజేపీ నిరసనలకు మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మద్దతు

- శాంతియుత నిరసన ప్రజాస్వామ్య హక్కు.. ఎక్స్ వేదికగా స్పందన




**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసనలకు భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మద్దతు తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కు అని పేర్కొంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు.'శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్య కార్యకలాపం. చివరిసారిగా నేను విన్నప్పుడు భారత్ ప్రజాస్వామ్య దేశంగానే ఉంది' అని మంజ్రేకర్ వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ పోస్టు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపిస్తున్న సీజేపీ.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చింది. అయితే, ప్రదర్శనకు అనుమతి నిరాకరించడంతో పాటు భద్రతా ఏర్పాట్లను పోలీసులు కట్టుదిట్టం చేశారు. నిరసనకు బయలుదేరిన సీజేపీ నేతలను కూడా అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి.ఈ పరిణామాలపై మంజ్రేకర్ స్పందిస్తూ శాంతియుత నిరసనల ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. రాజకీయ, సామాజిక అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థలో అవకాశం ఉండాలన్న సందేశాన్ని ఆయన పోస్టు ద్వారా వెల్లడించారు. సీజేపీ నిరసనలకు మద్దతుగా మాజీ క్రికెటర్ స్పందించడం రాజకీయ, క్రీడా వర్గాల్లో చర్చకు దారితీసింది.

# కీలక సమయంలో కుల్‌దీప్‌కు బంతి ఇవ్వడమే తప్పిదం!

**రాంచీ, అక్టోబర్ 10:** వెస్టిండీస్‌తో రెండో టీ20లో భారత్ ఓటమిపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించారు. కీలకమైన 17వ ఓవర్‌ను కుల్‌దీప్ యాదవ్‌కు ఇవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు. ఆ ఓవర్‌లో వెస్టిండీస్ 24 పరుగులు సాధించడంతో మ్యాచ్ భారత్ చేజారిందని అభిప్రాయపడ్డారు. ఆ సమయంలో మయాంక్ యాదవ్ లేదా అర్ష్‌దీప్ సింగ్‌తో బౌలింగ్ చేయించి ఉంటే ఫలితం మరోలా ఉండేదని పేర్కొన్నారు. 250 పరుగుల లక్ష్యాన్ని కూడా కాపాడుకోలేకపోవడానికి బౌలింగ్ వ్యూహమే కారణమని విశ్లేషించారు.



# మళ్లీ టీమిండియాకు ఆడకపోయినా నాకేం నష్టం లేదు!

**జట్టులో చోటు దక్కకపోవడంపై మహమ్మద్ షమీ కీలక వ్యాఖ్యలు**

**దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా.. బెంగాల్ జట్టుకు నా ఫిట్‌నెస్ నిరూపించుకున్నా**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** భారత జట్టులో తిరిగి చోటు దక్కించుకోవడంపై టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల భువనేశ్వర్ కుమార్ నాలుగేళ్ల విరామం తర్వాత భారత టీ20 జట్టులోకి తిరిగి ఎంపిక కాగా, షమీకి మాత్రం అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో తన ఎంపికపై స్పందించిన షమీ.. ప్రస్తుతం తన దృష్టి మొత్తం దేశవాళీ క్రికెట్‌పైనే ఉందని స్పష్టం చేశాడు.భువనేశ్వర్ కుమార్‌కు భారత జట్టులో ఆడే అవకాశం లభించడం సంతోషకరమని షమీ పేర్కొన్నాడు. అయితే, అతడి ఎంపికతో తనకు సంబంధం లేదని తెలిపాడు. తనకు ఎక్కడ ఆడే అవకాశం వచ్చినా అత్యుత్తమ ప్రదర్శన చేయడమే లక్ష్యమని చెప్పాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ మ్యాచ్‌పైనే పూర్తిగా దృష్టి పెట్టినట్లు వెల్లడించాడు.గత రెండు, మూడేళ్లుగా తన విషయంలో ఇదే జరుగుతోందని షమీ వ్యాఖ్యానించాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నానని, బెంగాల్ జట్టు తరఫున తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నానని తెలిపాడు. అయినప్పటికీ తిరిగి భారత జట్టుకు ఆడే అవకాశం రాకపోతే అది తనకు నష్టం కాదని స్పష్టం చేశాడు.భువనేశ్వర్ కుమార్ పునరాగమనంతో సీనియర్ బౌలర్ల ఎంపికపై చర్చ మొదలైంది. దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న షమీకి కూడా అవకాశం కల్పించాలని పలువురు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల మాజీ క్రికెటర్ వసీం జాఫర్ సైతం షమీ, మహమ్మద్ సిరాజ్‌లకు అవకాశాలు ఎందుకు లభించడం లేదని ప్రశ్నించారు.ఇదిలా ఉండగా, రంజీ ట్రోఫీ 2026-27 సీజన్‌లో బెంగాల్ తరఫున ఆడేందుకు షమీ సిద్ధమయ్యాడు. జాతీయ జట్టులోకి తిరిగి రావడంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం తన ఆటపైనే దృష్టి సారిస్తానని అతడి వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# కత్రినా కైఫ్, కృతి సనన్‌లకు మద్దతుగా మృణాల్



బాలీవుడ్ నటీనటులపై, ముఖ్యంగా హీరోయిన్ల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, శరీరాకృతిని లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై నటి మృణాల్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. తోటి నటీమణులు కత్రినా కైఫ్, కృతి సనన్‌లకు ఆమె బాసటగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని ఇష్టానుసారం జీవించే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె స్పష్టం చేశారు.

ఇటీవల తన 'పూజా మేరీ జాన్' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రసవానంతర శారీరక మార్పుల కారణంగా కత్రినా కైఫ్ బాడీ షేమింగ్‌కు గురికావడం, ఒక జువెలరీ యాడ్‌లో ధరించిన దుస్తుల కారణంగా కృతి సనన్ విమర్శలు ఎదుర్కోవడం వంటి సంఘటనల నేపథ్యంలో ఆమె స్పందించారు. కత్రినా, కృతి ఇద్దరూ సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని గుర్తుచేశారు."ప్రతి విషయంలోనూ తప్పులు వెతకడం మానుకోవాలి. సోషల్ మీడియాలో కొందరి ప్రవర్తన చూస్తుంటే పిచ్చి పట్టినట్లుంది" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. వారి కృషిని, విజయాన్ని మరిచిపోయి చిన్న విషయాలపై దృష్టి పెట్టడం సరికాదన్నారు. ఒకప్పుడు మహిళలను మాత్రమే ఎక్కువగా విమర్శించేవారని, కానీ ఇప్పుడు పురుషులు కూడా ఇలాంటివి ఎదుర్కొంటున్నారని మృణాల్ పేర్కొన్నారు. కాగా, విమర్శల నేపథ్యంలో కృతి సనన్ నటించిన జువెలరీ ప్రకటనను సంబంధిత సంస్థ ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.

## రజినీకాంత్ 'జైలర్ 2' టిక్కెట్ రేట్ల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి

**రోజుకు ఐదు షోలు ప్రదర్శించుకునేందుకు కూడా అనుమతి**

సూపర్ స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'జైలర్ 2' టికెట్ ధరలను పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. దసరా పండుగ కానుకగా అక్టోబరు 15న ఈ చిత్రం విడుదలవుతున్న నేపథ్యంలో, తొలి వారం రోజుల పాటు పెంచిన ధరలు అమల్లో ఉంటాయని పేర్కొంటూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ ధరపై గరిష్ఠంగా రూ. 50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌లలో రూ. 75 (జీఎస్టీతో కలిపి) అదనంగా వసూలు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన అక్టోబరు 15 నుంచి అక్టోబరు 21 వరకు, అంటే వారం రోజుల పాటు వర్తిస్తాయి. దీనితో పాటు, తొలి వారం రోజుల్లో ప్రతిరోజూ ఐదు షోలు ప్రదర్శించుకునేందుకు కూడా ప్రభుత్వం థియేటర్ యాజమాన్యాలకు అనుమతి ఇచ్చింది.



# 'రణబాలి' ట్రైలర్‌పై చిత్ర బృందాన్ని ప్రశంసించిన మంత్రి లోకేశ్

### థ్యాంక్స్ లోకేశ్ అన్నా..
### సీమ గడ్డ గర్వపడే సినిమా ఇది: విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ, రష్మిక మందానా జంటగా నటిస్తున్న 'రణబాలి' సినిమా ట్రైలర్‌పై ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. దీనిపై హీరో విజయ్ దేవరకొండ భావోద్వేగంగా స్పందిస్తూ, ఈ సినిమా ద్వారా రాయలసీమ గడ్డకు తాను రుణం తీర్చుకుంటున్నానని తెలిపారు. విజయ్ దేవరకొండ హీరోగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో 'రణబాలి' అనే పీరియాడిక్ మూవీ తెరకెక్కింది. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌ను వీక్షించిన మంత్రి లోకేశ్ చిత్ర బృందాన్ని అభినందించారు. రాయలసీమ చారిత్రక పోరాటాన్ని, బ్రిటిష్ పాలకుల అణచివేతను అద్భుతంగా ఆవిష్కరించారని ఆయన కొనియాడారు.లోకేశ్ ప్రశంసలపై విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "లోకేశ్ అన్నా.. రాయలసీమ నేల నాకు ఎంతో ఇచ్చింది. ఈ గడ్డకు నేను తిరిగి చెల్లించాల్సిన బాధ్యత, రుణం ఈ సినిమా రూపంలో నెరవేరుతోంది. మీ సందేశం మా చిత్ర యూనిట్‌లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపింది. మన నేల గొప్పతనాన్ని, మన ప్రజల ఆత్మగౌరవాన్ని చూసి ప్రతి ఒక్కరి గుండె గర్వంతో ఉప్పొంగేలా ఈ చిత్రం ఉంటుంది. వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతి మీకోసం వేచి చూస్తోంది" అంటూ లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# నెట్‌ఫ్లిక్స్‌లో భారీ కోతలు..

### 800 మంది ఉద్యోగుల తొలగింపునకు రంగం సిద్ధం!




ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ తమ ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. కంపెనీలోని మొత్తం సిబ్బందిలో సుమారు 5 శాతం మందిని, అంటే దాదాపు 800 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనికి సంబంధించిన ప్రకటన వచ్చే వారంలోనే ఉండవచ్చని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులను ఉటంకిస్తూ పలు నివేదికలు పేర్కొంటున్నాయి.2025 చివరి నాటికి నెట్‌ఫ్లిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 16,000 మంది ఫుల్ టైమ్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 68 శాతం మంది అమెరికా, కెనడాలోనే పనిచేస్తున్నారు. తాజా తొలగింపులు కార్యరూపం దాల్చితే, 2022 తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో ఇదే అతిపెద్ద ఉద్యోగాల కోత కానుంది. ఆ సమయంలో కూడా వృద్ధి మందగించడం, సబ్‌స్క్రైబర్లు తాత్కాలికంగా తగ్గడంతో వందలాది మందిని కంపెనీ తొలగించింది. ప్రస్తుతం వినిపిస్తున్న వదంతులపై స్పందించేందుకు నెట్‌ఫ్లిక్స్ నిరాకరించింది.అయితే, ఏయే విభాగాలపై ఈ కోతల ప్రభావం ఎక్కువగా ఉంటుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఫీచర్ ఫిల్మ్‌లపై పనిచేస్తున్న క్రియేటివ్ టీమ్‌లలో కోతలు ఉండవచ్చని భావిస్తున్నారు. స్ట్రీమింగ్ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ, మీడియా సంస్థల విలీనాలు, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు వీక్షకులను, ప్రకటనల ఆదాయాన్ని ఎక్కువగా ఆకర్షిస్తుండటం నెట్‌ఫ్లిక్స్‌కు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ తన వ్యాపార వ్యూహాన్ని మార్చుకుంటోంది. కేవలం సబ్‌స్క్రిప్షన్‌లపై ఆధారపడకుండా, ప్రకటనలతో కూడిన ప్లాన్‌లు, లైవ్ ప్రోగ్రామింగ్, గేమింగ్ వంటి కొత్త రంగాలపై దృష్టి సారిస్తోంది. ఇటీవల ఒక సదస్సులో మాట్లాడిన కంపెనీ కో-సీఈఓ టెడ్ సారండోస్, తాము వృద్ధి చెందుతున్నప్పటికీ, నాయకత్వం ఆశించిన స్థాయిలో వేగంగా వృద్ధి సాధించలేకపోతున్నామని అంగీకరించారు.ఆర్థికంగా చూస్తే.. ఈ ఏడాది జూలైలో ప్రకటించిన రెండో త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ 12.56 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 13 శాతం అధికం. అయినప్పటికీ, 2026 పూర్తి సంవత్సరానికి గాను ఆదాయ అంచనాలను తగ్గించడం, గత ఏడాదిగా కంపెనీ షేరు ధర గణనీయంగా క్షీణించడం వంటి పరిణామాలు పెట్టుబడిదారులలో ఆందోళన కలిగిస్తున్నాయి. అక్టోబర్ 20న కంపెనీ తదుపరి త్రైమాసిక ఫలితాలను ప్రకటించనున్న నేపథ్యంలో ఈ పునర్వ్యవస్థీకరణ చర్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.

# 'ధురంధర్' మరో ఘనత..

### గ్రామీ అవార్డుల బరిలో సౌండ్ ట్రాక్



రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన 'ధురంధర్', 'ధురంధర్-2' సినిమాలు ఏ రేంజ్‌లో సక్సెస్ సాధించాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అదిత్య ధర్ తెరకెక్కించిన ఈ రెండు సినిమాలను ప్రేక్షకులకు విశేషంగా ఆదరించారు. ఒటిటిలోనూ ఈ సినిమాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే 'ధురంధర్-2: ది రివేంజ్' సినిమా మరో ఘనతను సాధించింది. ఈ సినిమా ఆల్బమ్ 2027 గ్రామీ అవార్డుల బరిలో నిలిచింది. మొత్తం 8 విభాగాల్లో అవార్డుల పరిశీలనకు పంపినట్లు నిర్మాణ సంస్థ 'బి62 స్టూడియోస్' అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. ఈ సినిమాకు శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందించారు. విజువల్ మీడియాకు సంబంధించి సౌండ్‌ట్రాక్‌గా 'ధురంధర్' ఆల్బమ్‌ని పోటీకి పంపారు. అలాగే పలు పాటలను వేర్వేరు విభాగాల్లో గ్రామీ పరిశీలనకు పంపించారు.

# 'రామాయణ' సినిమాలో మండోదరి పాత్రలో కాజల్ అగర్వాల్



టాలీవుడ్‌లో కాజల్ అగర్వాల్ అడుగు పెట్టి దాదాపు రెండు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ హీరోయిన్‌గానే వరుసగా సినిమాలు చేస్తూనే ఉంది. పెళ్లయి బాబు పుట్టిన తర్వాత కూడా తన సినిమాల ఎంపిక విషయంలో తేడా చూపించకుండా కమర్షియల్ పాత్రలను చేయడం చూడవచ్చు. ప్రస్తుతం కాజల్ 'రామాయణ' సినిమాలో మండోదరి పాత్రలో కనిపించబోతోంది. కెరీర్ చివరి దశలో ఉందని భావిస్తున్న సమయంలో రణబీర్ కపూర్, సాయి పల్లవిలు రాముడు, సీత పాత్రలో నటిస్తున్న రామాయణ సినిమాలో కాజల్ అగర్వాల్ కి రావణుడి పాత్రలో నటిస్తున్న యశ్ కి భార్య పాత్రలో నటించే అవకాశం దక్కింది. కచ్చితంగా మండోదరి పాత్రతో కాజల్ మరో నాలుగు, అయిదు ఏళ్లు ఇండస్ట్రీలో కొనసాగే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది దీపావళికి 'రామాయణ 1' సినిమా రాబోతుంది. వచ్చే ఏడాదిలో 'రామాయణ 2' రానుంది.

# ఎలాన్ మస్క్‌కు కమల్ హాసన్ స్ట్రాంగ్ కౌంటర్.. మద్దతుగా కంగనా



టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలపై ప్రముఖ సినీ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్ తీవ్రంగా స్పందించారు. దేశ విధానాలను ఏ బిలియనీర్ నిర్దేశించలేరని స్పష్టం చేశారు. కమల్ వ్యాఖ్యలకు నటి, ఎంపీ కంగనా రనౌత్ మద్దతు తెలిపారు.

భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు లైసెన్సింగ్ ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై ఎలాన్ మస్క్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, భారత ప్రధాని అంబానీనా? అంటూ సెటైరిక్ గా ట్వీట్ చేశారు. దీనిపై కమల్ హాసన్ దీటుగా బదులిచ్చారు. "ఏ బిలియనీర్ అయినా, అది భారతీయ అయినా, అమెరికన్ అయినా... దేశ విధానాలను నిర్దేశించలేరు. ప్రతి దేశం తన సొంత ప్రయోజనాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటుంది" అని ఆయన పేర్కొన్నారు.స్వేచ్ఛా వాణిజ్యం గురించి చెప్పే పశ్చిమ దేశాలు రక్షణాత్మక విధానాలు పాటిస్తున్నాయని కమల్ విమర్శించారు. "చైనా ఎలక్ట్రిక్ వాహనాలపై అమెరికా 100 శాతం సుంకాలు విధించి తన దేశీయ పరిశ్రమను కాపాడుకుంటోంది. భారత్ కూడా అదే విధంగా తన దేశీయ తయారీ రంగాన్ని పరిరక్షించుకోవడానికి చర్యలు తీసుకుంటోంది" అని వివరించారు.

"భారత్ ఒక ప్రజాస్వామ్య దేశం, వలస పాలిత ప్రాంతం (కాలనీ) కాదు. మేము ప్రపంచాన్ని స్వాగతిస్తాం. కానీ మా భవిష్యత్తును భారత ప్రజలమే నిర్ణయించుకుంటాం" అని కమల్ హాసన్ తన పోస్టులో తేల్చిచెప్పారు.

కమల్ పోస్టును రీషేర్ చేస్తూ కంగనా రనౌత్ స్పందించారు. "ఇది మస్క్‌కు బాగా తగిలి ఉంటుంది. ఏ బిలియనీర్ దేశ విధానాలను నిర్దేశించకూడదు. కమల్ చాలా స్పష్టంగా, వ్యంగ్యంగా, సూటిగా చెప్పారు" అంటూ ప్రశంసించారు. ఇప్పటికే మస్క్ ఆరోపణలను భారత కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నిరాధారమైనవని కొట్టిపారేసిన విషయం తెలిసిందే.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com